సాక్షి 24|7

అనంతపురం

ఆదివారం 20-8-2017

అనంత తపస్సు ఫలించింది




కళాతపస్వి కె.విశ్వనాథ్ రాకతో అనంత ప్రజల మది పులకించింది. ప్రఖ్యాత దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు అందుకున్న ఆయన శనివారం అనంతపురంలో నిర్వహించిన సంగీత కళానిధి సంధ్యావందనం శ్రీనివాసరావు శతజయంతి ఉత్సవాలకు ఆత్మీయ అతిథిగా హాజరయ్యారు.

10లో▸



SUNDAY Special

ఉరుకులు పరుగుల జీవితం. అడుగడుగునా అడ్డంకులు.. అవాంతరాలు. ఈ రోజు గడిచిందనుకుంటే.. రేపు మరో గండం ఉండనే ఉంటుంది. పోటీ ప్రపంచంలో ప్రతి విషయంలోనూ పరుగెత్తాల్సిన పరిస్థితి. పాఠశాలకు వెళ్లడం మొదలు.. ర్యాంకుల వేట.. ఉన్నత విద్య.. కోరుకున్న కొలువు.. జీవితంలో స్థిరపడటం.. కుటుంబం.. పిల్లలు.. ఇలా ఒత్తిడి దైనందిన జీవితంలో భాగమవుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో అయితే.. జీవితమే ఓ చదరంగం. ఇలాంటి ఉక్కిరిబిక్కిరి పరిస్థితుల్లో మనసు కాస్త ఊరట కోరుకోవడం సహజం. అదెలా అంటే.. ప్రతి ఒక్కరికీ ఠక్కున గుర్తుకొచ్చేది టీ. ఉదయం లేవగానే.. మంచం దిగకుండానే.. గొంతులో కప్పు కాఫీ తాగనిదే శరీరం స్వాధీనంలోకి రాదంటే అతిశయోక్తి కాదు. కార్యం ఏదయినా.. కారణం ఎవరైనా.. కాలంతో పని లేకుండా టీ లేనిదే మనసు మనిషి మాట వినదు. నలుగురు కలిస్తే చాలు.. నాలుక కోరుకునే రుచి ఇదే. ఒక్క టీ రూ.5 అన్న మాటే కానీ.. మొత్తంగా లెక్కేస్తే ఇది కోట్ల రూపాయలతో ముడిపడిన వ్యాపారం. టీ, కాఫీలతో పాటు లెక్కకు మించిన రకాలు.. రుచులతో ఈ తేనీరు ఆహా అనిపిస్తోంది.



8,9లో



నమో వేంకటేశా..

శ్రావణమాసం చివరి శనివారం రోజున భక్తులతో ఆలయాలు కిక్కిరిశాయి. అనంతపురంలో మహిళలు సామూహిక వ్రతాలు నిర్వహించారు.

వివరాలు 16లో▸

మా పోరాటం ఆగదు

- రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు లింగమయ్య



మాట్లాడుతున్న రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు సి.లింగమయ్య

అనంతపురం అర్బన్: రజకులను ఎస్సీ జాబితాలో చేర్చేవరకూ తమ పోరాటం ఆగదని రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు సి.లింగమయ్య స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన హామీని నెరవేర్చకపోతే మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. స్థానిక నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో శనివారం ఆయన ఆ సమాఖ్య నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. జిల్లా మహాసభలో చర్చించిన అంశాలను, జిల్లా నూతన కమిటీ నియామక వివరాలను వెల్లడించారు. దేశంలోని 16 రాష్ట్రాల్లో రజకులు ఎస్సీ జాబితాలో ఉంటే, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం బీసీలుగా పరిగణిస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుబడిన తమను ఎస్సీ జాబితాలో చేరిస్తేనే న్యాయం జరుగుతుందన్నారు.

సమాఖ్య జిల్లా నూతన కమిటీ

రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు లింగమయ్య తెలిపారు. గౌరవాధ్యక్షునిగా సి.ఆదినారాయణ, అధ్యక్షునిగా సి.లింగమయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎ.మల్లికార్జున ఎన్నికయ్యారన్నారు. ఉపాధ్యక్షులుగా సి.సత్యమయ్య, సుంకన్న, సి.రంగయ్య, ప్రధాన కార్యదర్శిగా సి.హరికృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నరసింహులు, సహాయ కార్యదర్శులుగా సి.రాము, సి.నారాయణప్ప, సి.సూరప్ప, సి.రాజు, కోశాధికారిగా సుబ్బరాయుడుతోపాటు 12 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

• సర్వజన దైన్యం!



ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో వైద్య సేవలు నానాటికీ తీసికట్టుగా మారుతున్నాయి. ప్రైవేట్‌కు వెళ్లే స్థోమత లేక ఇక్కడికొస్తే.. కనీస వైద్యం కూడా మృగ్యమవుతోంది. శనివారం చోటు చేసుకున్న ఘటనే ఇందుకు నిదర్శనం. అనంతపురంలోని ఐదో రోడ్డుకు చెందిన అరుణ శుక్రవారం సాయంత్రం కడుపునొప్పి తాళలేక విష ద్రావకం తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. కుటుంబ సభ్యులు వెంటనే సర్వజనాస్పత్రికి తరలించారు. శనివారం మధ్యాహ్నానికి ఆమె ఆరోగ్య పరిస్థితి కాస్త మెరుగు పడడంతో ఏఎంసీ నుంచి ఫిమేల్ మెడిసిన్(ఎఫ్‌ఎం) వార్డుకు వెళ్లాలని సూచించారు. అప్పటికే అరుణకు సెలైన్ బాటిల్ ఎక్కిస్తున్నారు. కనీసం వార్డుకు వెళ్లేందుకు స్ట్రెచర్, వీల్ చైర్ కానీ సమకూర్చలేదు. దీంతో తన సోదరిని వెంటబెట్టుకుని సెలైన్ బాటిల్‌ను చేత పట్టుకుని అడ్మిషన్ కౌంటర్ వరకు వెళ్లింది. అంతలో సెక్యూరిటీ సూపర్‌వైజర్ బాబా ఫరూక్ స్పందించి ఆమెను మళ్లీ క్యాజువాలిటీ వద్దకు చేర్చారు. ఆ తర్వాత స్ట్రెచర్‌ను ఏర్పాటు చేయించి వార్డుకు తీసుకెళ్లారు. వాస్తవానికి ఏఎంసీలో చికిత్స పొంది వార్డులకు తరలించే రోగులను ఎంఎన్‌ఓలు, ఎంఎన్‌ఓ అసిస్టెంట్లు తీసుకెళ్లాలి. అయితే సిబ్బంది కొరతను కారణంగా చూపుతుండటంతో రోగులకు నరకయాతన తప్పట్లేదు. – అనంతపురం మెడికల్

డీసీసీబీపై విచారణ కుట్రపూరితం

- ధర్నాలో బ్యాంకు ఉద్యోగుల సంఘం నేత రుష్యేంద్రబాబు



మాట్లాడుతున్న డి.రుష్యేంద్రబాబు

అనంతపురం అగ్రికల్చర్: నష్టాల నుంచి లాభాలబాట పట్టిన జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) ప్రతిష్టను దెబ్బతీసి, రైతులు, ఖాతాదారులు, ఉద్యోగుల్లో గందరగోళం సృష్టించేలా సెక్షన్ 51 విచారణ కుట్రపూరితమని బ్యాంకు ఉద్యోగుల సమన్వయ సంఘం జిల్లా అధ్యక్షుడు డి.రుష్యేంద్రబాబు, ప్రధాన కార్యదర్శి ఎస్.మున్వర్‌బాషా విమర్శించారు. డీసీసీబీ వ్యవహారాలపై విచారణకు ఆదేశించిన సహకార శాఖ రిజిష్ట్రర్, విచారణాధికారి నారాయణస్వామి, జిల్లా సహకార అధికారి (డీసీవో) అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఏడీసీసీ బ్యాంకు ఉద్యోగుల సంఘం, సమన్వయ సంఘం ఆధ్వర్యంలో శనివారం స్థానిక డీసీసీబీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రుష్యేంద్రబాబు మాట్లాడుతూ విచారణను వెంటనే వెనక్కి తీసుకోకపోతే ఈనెల 24వ తేదీ డీసీసీబీ ఎదుట మహాధర్నా కార్యక్రమాన్ని చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం సహాయ కార్యదర్శి మురళీకృష్ణ, చంద్రశేఖర్, డి.సుఖదేవబాబు, వె.అనిల్‌కుమార్‌రెడ్డి, వి.జానకీరామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లకు అత్యంత ప్రాధాన్యత : కలెక్టర్



మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న కలెక్టర్ వీరపాండియన్

అనంతపురం అర్బన్: వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న నిర్మాణాలను ఈ నెల 22లోగా పూర్తి చేయాలని కలెక్టర్ జి.వీరపాండియన్ మండల స్థాయి అధికారులను ఆదేశించారు. అశ్రద్ధ వహించే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల పురోగతిపై శనివారం కలెక్టరేట్ నుంచి ఆయన మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తాము ఎంత తోడ్పాటు అందించినా పెద్దగా పురోగతి లేదంటూ అధికారుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పూర్తి చేసిన వాటిని జియో ట్యాగింగ్ చేసి అప్‌లోడ్ చేస్తేనే బిల్లులు చెల్లించేందుకు వీలవుతుందని, సాకులు చెప్పకుండా ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో జేసీ-2 సయ్యద్ ఖాజా మొహిద్దీన్, జెడ్పీ సీఈఓ సూర్యనారాయణ, డ్వామా పీడీ నాగభూషణం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎంఆర్‌పై విస్తృత ప్రచారం చేయండి



మాట్లాడుతున్న డీఐఓ డాక్టర్ పురుషోత్తం

అనంతపురం మెడికల్: మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్‌పై విస్తృత ప్రచారం చేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ పురుషోత్తం సూచించారు. శనివారం తన చాంబర్‌లో సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్ క్యాంపెయిన్ ప్రారంభం నుంచి ఇప్పటి వరకు ఎంత మంది పిల్లలకు వ్యాక్సిన్ వేశారన్న వివరాలపై ఆయన వారితో చర్చించారు. తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలందరికీ టీకాలు వేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో టీకాల కార్యక్రమం చురుగ్గా జరిగేలా చూడాలని సూచించారు. కొన్ని ప్రైవేట్ పాఠశాలలు నిర్లక్ష్యంగా ఉన్నాయని, అలాంటి వాటిని విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. కొన్ని వర్గాల వారికి వ్యాక్సిన్‌పై అపోహలున్నాయని, వారిలో చైతన్యం తీసుకురావాలని సూచించారు. సెప్టెంబర్ 8వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, వంద శాతం లక్ష్యం సాధించాలన్నారు.



అంబేద్కర్‌సర్కిల్‌లో మానవహారంగా నిలిచి రాస్తారోకో

- అర్ధరాత్రి జేసీబీతో భజనమందిరం కూల్చివేత
- ఆర్యవైశ్య, హిందువుల నిరసన
- పోలీసుస్టేషన్ ముట్టడి

వాసవీమాత విగ్రహం ధ్వంసం

హిందూపురం అర్బన్:

పట్టణంలోని బాలాజీనగర్ కాల్వగడ్డ పక్కనే ఉన్న వాసవీభజన మందిరాన్ని శుక్రవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు జేసీబీతో కూల్చివేశారు. ఆలయంలో ధ్వంసం చేసిన అమ్మవారి విగ్రహాన్ని తీసుకెళ్లారు. శనివారం ఉదయాన్నే విషయం పట్టణంలో దావానంలా వ్యాపించింది. పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్యులు, హిందూ సంఘాల నాయకులు అక్కడికి చేరుకుని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కోర్టులో కేసున్నా కూల్చేశారు.. :

కాల్వపోరంబోకు స్థలంలో నిర్మించిన భజన మందిరం కొద్దిగా పక్కనే ఉన్న స్థలం వరకు నిర్మితమైంది. పక్క స్థల యాజమాని చంద్రశేఖర్ స్థలాన్ని దానంగా ఇవ్వడంతో ఆలయం నిర్మించినట్లు మందిరం నిర్వాహకులు చెబుతున్నారు. అయితే పక్క స్థల యాజమాని చంద్రశేఖర్, మరోవ్యక్తి వెల్డింగ్‌బాషా మధ్య స్థల వివాదం ఏర్పడింది. దీనిపై కోర్టులో దావా నడుస్తోంది. ఇదిలా ఉండగా శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆలయాన్ని కూల్చివేశారు. వాసవీమాత విగ్రహ కూల్చివేతను నిరసిస్తూ ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు జేపీకే రాము,బీజేపీ నాయకులు ఆదర్ష్‌కుమార్, వరప్రసాద్, రమేష్‌రెడ్డి, యువనాయకులు ప్రకాష్, రఘు, హిందూ సురక్షాసమితి సభ్యులు రవి, చారుకీర్తి, బాబుతో ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ చేపట్టారు. అనంతరం అంబేద్కర్‌సర్కిల్‌కు చేరుకుని మానవహారం ఏర్పడి రాస్తారోకో చేశారు. స్థలవివాదముంటే కోర్టు ద్వారా తేల్చుకోవాలే తప్ప ఇలా అర్ధరాత్రి దొంగల్లా కూల్చడం ఏంటని మండిపడ్డారు. విగ్రహాన్ని ధ్వంసంచేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ట్రాఫిక్ స్తంభించడంతో సీఐ మధుభూషణ్, ట్రాఫిక్ పోలీసులు వారికి సర్ధిచెప్పడంతో వారు అక్కడి నుంచి నేరుగా వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌ను తరలివచ్చి ముట్టడించారు. డీఎస్పీ కరీముల్లా షరీఫ్‌తో మాట్లాడి నిందితులపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇచ్చారు. అనంతరం భజనమందిరాన్ని శుభ్రం చేసి కూల్చిన చోట వినాయకుడి విగ్రహాన్ని ప్రతిష్టింపజేసి పూజలు చేశారు.





వాసవీమాత విగ్రహం అడుగుభాగం వరకు కొట్టేసిన దృశ్యం, కూల్చివేసిన భజనమందిరం

ప్రేమ పేరుతో మోసం!

- ఆడ శిశువుకు జన్మనిచ్చిన బాలిక

అనంతపురం టౌన్: ప్రేమ పేరుతో మోసపోయిన ఓ మైనర్ బాలిక చివరకు గర్భం దాల్చింది. ఓ ఆడ శిశువుకు జన్మనిచ్చింది. నమ్మిన వాడు జాడ లేకుండాపోగా..కన్న తండ్రి చేరదీసేందుకు వెనకంజవేశాడు. చివరకు అనాథలా 'ఆశ్రయం' కోసం అష్టకష్టాలు పడుతోంది. ఎక్కడ తన నుంచి బిడ్డను వేరు చేస్తారోనని భయపడుతోంది. వివరాల్లోకి వెళితే... బత్తలపల్లి మండలంలోని ఓ గ్రామానికి బాలిక కొన్నేళ్ల క్రితమే తల్లిని కోల్పోయింది. కొన్నాళ్ల క్రితం అదే మండలానికి చెందిన ఓ యువకుడితో పరిచయం ఏర్పడింది. అది కాస్తా ప్రేమగా మారింది. సదరు యువకుడు బాలికను గర్భవతిని చేసి పత్తా లేకుండాపోయాడు. ఈ విషయం తెలిసిన తండ్రి ఇంటి నుంచి గెంటేశాడు. దీంతో కొన్నాళ్ల నుంచి అనంతపురంలోని కళ్యాణదుర్గం రోడ్డులో ఉన్న 'ఉజ్వల' హోంలో ఆశ్రయం పొందుతోంది. ఈనెల 14న సర్వజనాస్పత్రిలో ఆడ శిశువుకు జన్మనిచ్చింది. శనివారం ఈ విషయం తెలియడంతో చైల్డ్‌లైన్ ప్రతినిధులు తల్లీబిడ్డను తడకలేరు సమీపంలోని జువైనల్ హోంలో సీడబ్ల్యూసీ (చైల్డ్ వెల్ఫేర్ కమిటీ) ముందు ప్రవేశపెట్టారు. ఇద్దరికి మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జేఎన్‌టీయూ సమీపంలో ఉన్న సేవాసదనంలో ఆశ్రయం ఇవ్వాల్సిందిగా కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. సాయంత్రం చైల్డ్‌లైన్ ప్రతినిధులు ఇద్దరినీ తీసుకుని అక్కడికి వెళ్లగా అడ్మిషన్ చేయించుకునేందుకు సేవాసదనం అధికారిణి వనజాక్షి అంగీకరించలేదు. నిబంధనల ప్రకారం 18 ఏళ్లు పైబడిన వారికి మాత్రమే ఇక్కడ ఆశ్రయం ఇస్తామని స్పష్టం చేశారు. ఇదే సమయంలో సేవాసదనంలోని విద్యార్థులకు నెహ్రూ యువజన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించనున్న స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణ తరగతులను ప్రారంభించేందుకు జేసీ–2 ఖాజామొహిద్దీన్ అక్కడకు చేరుకున్నారు. చైల్డ్‌లైన్ ప్రతినిధులు ఈ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో వనజాక్షితో మాట్లాడారు. నిబంధనలను అడిగి తెలుసుకుని అప్పటికే వర్షం కురుస్తుండటంతో తాత్కాలిక షెల్టర్ ఇవ్వాలని ఆదేశించారు. ఇదిలా ఉండగా 18 ఏళ్లలోపు వారికి ఆశ్రయం కల్పించేందుకు జిల్లా వ్యాప్తంగా 37 ఫిట్ ఇన్‌స్టిట్యూషన్స్ ఉన్నాయి. సీడబ్ల్యూసీ అధికారులు వీటిలో ఆశ్రయం ఇచ్చేలా ఉత్తర్వులు ఇవ్వకుండా సేవాసదనంకు పంపడం విమర్శలకు తావిచ్చింది. కాగా సేవాసదనంకు వచ్చిన సమయంలో శిశుగృహ అధికారులు సదరు బాలిక వివరాలను ఆరా తీసే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా తన నుంచి బిడ్డను ఎక్కడ వేరు చేస్తారోనని బాలిక భయపడినట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఆ యువకుడిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు తెలిసింది.

గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం



తాడిపత్రిరూరల్: తాడిపత్రి మండలం తలారిచెరువు గ్రామ సమీపంలో శనివారం గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. మహిళ మృతి చెంది నాలుగు రోజులు అయి ఉంటుందని పోలీసులు చెబుతున్నారు. గొర్రెల కాపరులు అటుగా వెళుతూ దుర్వాసన రావడంతో గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎస్‌ఐ రామకృష్ణారెడ్డి సిబ్బందితో కలిసి ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మహిళ వయసు 28 నుంచి 33లోపు ఉంటుంని, తెల్లని పింకు రంగు గల చీర, నల్లని పింక్ జాకెట్ ధరించి ఉందన్నారు. అలాగే చెవికి కమ్మలు, ఎడమ చేతికి ఉంగరం ఉందన్నారు. ఎవరైనా హత్య చేశారా లేక ఇతర కారణాలతో మృతి చెందిందా అనే వివరాలు తెలియాల్సి ఉంది.

రిమోట్ బ్యాటరీలు పేలి విద్యార్థికి గాయాలు

పుట్టపర్తి అర్బన్: వెంట తెచ్చుకున్న రిమోట్ బ్యాటరీలు పేలి ఇద్దరు విద్యార్థులకు గాయాలయ్యాయి. పుట్టపర్తి మండలం పెడపల్లి ప్రాథమిక పాఠశాలలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి పుట్టపర్తి రూరల్ పోలీసులు, ఎంఈఓ వెంకటరమణనాయక్, హెచ్‌ఎం గోపాల్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పెడపల్లి చిన్న తండాకు చెందిన ఉపాధి కూలీ రమేష్‌నాయక్ కుమారుడు నాగేంద్ర నాయక్(8)పాఠశాలలో 3వ తరగతి చదువుతున్నాడు. శనివారం పాఠశాలకు హాజరైన నాగేంద్ర ప్రార్ధన ముగిసిన తర్వాత హాజరు వేసే సమయంలో బ్యాగులో ఉన్న రెండు రిమోట్ బ్యాటరీలకు వైర్లు జతచేసి ఆడుకుంటున్నాడు. అవి అకస్మాత్తుగా పేలడంతో పెద్ద ఎత్తున శబ్దం వచ్చింది. హెచ్‌ఎం గోపాల్ చూసే సరికి నాగేంద్రనాయక్ కాళ్లు, చేతి వేళ్ల నుంచి రక్తస్రావం అవుతుండగా మరో విద్యార్థి అరవింద్‌కు చిన్నపాటి గాయాలయ్యాయి. వెంటనే వారిని స్థానిక ఆర్‌ఎంపీ వద్దకు తీసుకెళ్లి అక్కడి నుంచి 108 ద్వారా సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి తరలించారు. విషయం తెలియగానే ఎంఈఓ వెంకటరమణనాయక్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ ధనుంజయ, సిబ్బందితో పాఠశాలకు చేరుకుని విచారణ జరిపించారు.



చికిత్స పొందుతున్న నాగేంద్రనాయక్



పేలుడుకు కారణమైన రిమోట్ బ్యాటరీలు

అగ్రిగోల్డ్ భూములు పరిశీలించిన కర్నూలు సీఐడీ సీఐ

శింగనమల: మండలంలోని రాచేపల్లి, సలకంచెర్వు, బుడ్డేపల్లి, సోదనపల్లి రెవెన్యూ గ్రామాల్లో ఉన్న 322 ఎకరాల అగ్రిగోల్డ్ భూములను కర్నూలు సీఐడీ సీఐ కృష్ణారెడ్డి పరిశీలించారు. శనివారం ఆయా గ్రామాల్లోని పొలాలు పరిశీలించారు. మండలంలోని రాచేపల్లి రెవెన్యూలో 24.56 ఎకరాలు, సలకంచెర్వు రెవెన్యూలో 45.60 ఎకరాలు, బుడ్డేపల్లి రెవెన్యూలో 18.81 ఎకరాలు, సోదనపల్లి రెవెన్యూలో 234 ఎకరాలు ఉన్నాయి. ఈభూముల్లో ఎవరైనా అక్రమంగా సాగు చేసుకున్నారా అని పరిశీలించడానికి వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ జాఫర్ సాబ్, వీఆర్వోలు వెంకట్రామిరెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



రాచేపల్లి వద్ద అగ్రిగోల్డ్ భూములు పరిశీలిస్తున్న సీఐడీ సీఐ కృష్ణారెడ్డి

గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం లభ్యం

పామిడి: స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలోని ఓ సపోటతోటలో శనివారం ఓ గుర్తు తెలియని వృద్ధుడి(55) మృతదేహం లభ్యమైంది. మృతుడు తెల్లని షర్టు, పంచ ధరించాడు. మృతుడి కుడిచేతిపైన చంద్రశేఖర్‌రెడ్డి అని పచ్చబొట్టు ఉంది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రవిశంకర్‌రెడ్డి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



మృతి చెందిన గుర్తుతెలియని యువకుడు

తాడిపత్రిరూరల్: పట్టణంలోని ఆటోనగర్ సమీపంలో శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని యువకుడు(35) మృతి చెందాడు. పోలీసులు వివరాల మేరకు ఆటోనగర్‌లో నడుచుకుంటూ వెళుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది. దీంతో అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుని కుడి చేతిపై పెద్దక్క అనే పేరుతో పాటు తేలుగుర్తు, ఎడమచేతిపై రంగనాయకులు అని పచ్చబొట్లు ఉన్నట్లు ఎస్‌ఐ రామకృష్ణారెడ్డి తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పాము కాటుతో రైతు మృతి



మృతుడు వెంకటనాయుడు

కూడేరు: మండల పరిధిలోని చోళసముద్రంలో శనివారం ఉదయం కాకర్ల వెంకటనాయుడు(55) అనే రైతు పాము కాటుకు గురై మృతి చెందాడు. హెడ్‌కానిస్టేబుల్ దస్తగిరి అందించిన వివరాలు మేరకు.. వెంకటనాయుడు మంజునాథ్ అనే రైతు పొలాన్ని కౌలుకు తీసుకుని అందులో కళింగర పంట సాగు చేశాడు. పంట కాలం పూర్తవడంతో కళింగర తీగలు తొలగించేందుకు సిద్ధపడ్డాడు. తీగలతో పాటు పాము కూడా చేతికి రావడంతో పామును విసిరే ప్రయత్నం చేయగా కాటు వేసింది. వెంటనే రైతు ద్విచక్రవాహనంలో ఇంటికి వచ్చి కుమారుడికి విషయం తెలిపి అనంతపురంలోని సర్వజన ఆస్పత్రికి ఇద్దరు వెళ్లారు. అక్కడ చికిత్స పొందిన గంటలోపే మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అనంతపురం | ఆదివారం | ఆగస్టు | 20 | 2017 సాక్షి

భవిష్యం



మేషం: పరిస్థితులు అనుకూలించవు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బాధ్యతలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొంత ఇబ్బందికరంగా ఉంటుంది. దూరప్రయాణాలు.

వృషభం: రాబడి ఆశాజనకమే. కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. మీ అంచనాలు నిజమవుతాయి. బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. వ్యాపారాలు ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.

మిథునం: ఆకస్మిక ప్రయాణాలు. కొత్తగా అప్పులు చేస్తారు. కష్టపడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్య సూచనలు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం.

కర్కాటకం: ఉద్యోగాలు, వ్యాపారాలు లక్ష్యాలు సాధిస్తారు. గృహ, వాహనయోగాలు. కుటుంబంలో నూతనోత్సాహం. కళాకారులకు అనుకోని అవకాశాలు. దేవాలయాల సందర్శనం.

సింహం: ఆదాయం అంతగా కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. కుటుంబ సమస్యలు. వ్యాపార, ఉద్యోగాల్లో ఇబ్బందులెదురవుతాయి. అనుకోని ప్రయాణాలు.

కన్య: అందరిలోనూ గౌరవం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. సోదరులతో విభేదాలు తొలగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరం.

తుల: చిన్ననాటి స్నేహితులను కలుసుంటారు. భూములు, వాహనాలు కొంటారు. ఆశయాలు నెరవేరతాయి. వ్యాపార, ఉద్యోగులకు అనుకూల సమయం. విందు వినోదాలు.

వృశ్చికం: కుటుంబబాధ్యతలతో ఉక్కిరిబిక్కిరి. ఆస్తి వివాదాలు. సోదరులు, సోదరీలతో కలహాలు. అప్పులు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకం.

ధనుస్సు: కుటుంబసమస్యలు వేధిస్తాయి. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వ్యవహారాలలో చికాకులు. మానసిక ఆందోళన. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి. దేవాలయ దర్శనాలు.

మకరం: రావలసిన సొమ్ము అందుతుంది. వివాదాల నుంచి బయటపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. భవిష్యత్‌పై కొత్త ఆశలు. వ్యాపార, ఉద్యోగాల్లో చిక్కులు తొలగుతాయి.

కుంభం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవర్తమానాలు. అదనపు రాబడి. కాంట్రాక్టులు పొందుతారు. జీవిత భాగస్వామి ద్వారా ఆస్తిలాభం. వ్యాపార, ఉద్యోగాల్లో నూతనోత్సాహం.

మీనం: దూరప్రయాణాలు. రాబడి కంటే ఖర్చులు అధికం. కార్యక్రమాలు నత్తనడకన సాగుతాయి. కృషి ఫలించదు. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు

సకల కళల వేదిక 'అనంత'



శ్రీకృష్ణుడిగా నారాయణస్వామి అభినయం



సాంఘిక నాటకానికి జీవం పోస్తున్న రాముడు

సందర్భం: నేడు బళ్లారి రాఘవ అవార్డులందుకోనున్న కళాకారులు

అనంతపురం కల్చరల్:

'అనంత'లో కళలకు కొదవలేదు..ఎందరో కళాపిపాసులు జిల్లా ఖ్యాతిని తమ ప్రతిభావాలతో మరింత వన్నె తెచ్చారు. పలు రాష్ట్రాల్లో తెలుగువారి రంగస్థల ప్రతిభను చాటిచెప్పారు. తెలుగు రంగస్థలానికి చిరస్మరణీయ యశస్సును తెచ్చిన 'బళ్లారి రాఘవ' పేరిట అందించే పురస్కారాలను జిల్లాకు చెందిన రాముడు, సంగాల నారాయణస్వామి అందుకోనున్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక లలిత కళాపరిషత్‌లో జరగనున్న పురస్కార ప్రదానోత్సవంలో వారు జిల్లా అధికారుల చేతులమీదుగా అవార్డులు అందుకుంటారు.

సకల గుణాభి'రాముడు'

రచయితగా..రేడియో ఆర్టిస్టుగా..దూరదర్శన్, రంగస్థల నటుడిగా..దర్శకుడిగా సుప్రసిద్ధుడైన రాముడు వాణిజ్యపన్నుల శాఖలో ఏసీటీవోగా ఉద్యోగ విరమణ చేశారు. 1969 నుంచి అనంత రంగస్థలంపై అనేక ప్రయోగాలు చేసి విమర్శకుల మన్ననలను పొందిన ఆయన ..విద్యార్థి దశలోనే'ఇల్లు అమ్మకం' నాటికతో నటనకు శ్రీకారం చుట్టారు. యథాప్రజ..తథా రాజ, సమాజం మారాలి, అల్లూరి సీతారామ రాజు, మహాత్మా జ్యోతిరావు పూలే వంటి వందల కొద్దీ చారిత్రాత్మక, సాంఘిక నాటకాల్లో ప్రధాన పాత్రల్లో సజీవ నటనను ప్రదర్శించి మెప్పించారు. ఎన్నో అవార్డులను, రివార్డులను అందుకున్నారు. ముఖ్యంగా 2013–14 రాష్ట్రస్థాయి నంది నాటకోత్సవాలకు న్యాయనిర్ణేతగా వెళ్లి జిల్లాకు అరుదైన ఖ్యాతి సాధించారు. ప్రస్తుతమాయన లలితకళాపరిషత్తు ఆర్గనైజింగ్ సెక్రటరీగా పనిచేస్తూనే సాంఘిక నాటకాలకు దర్శకత్వం వహిస్తున్నారు. కీలక పాత్రలలో నటిస్తూనే ఉన్నారు.

అభినవ 'అనంత' శ్రీకృష్ణుడు

సీనియర్ రంగస్థల నటుడిగా సుప్రసిద్ధులైన

రంగ స్థల ఖ్యాతి 'అనంత'ం

నారాయణస్వామిది బత్తలపల్లి మండలం సంగాల గ్రామం. 1962లో గయోపాఖ్యానం నాటికతో రంగస్థలంలో ప్రవేశం పొందిన ఆయన.. అనతికాలంలోనే ఎన్నో పౌరాణిక పాత్రలకు జీవం పోశారు. తెలుగు వారికే సొంతమైన రంగస్థల పద్యాలను ఆయన ఆలపిస్తుంటే ప్రేక్షకులనుంచి కేరింతలే.. కేరింతలు. సంగీత గురువు విద్వాన్ కాశీరావు వద్ద ఓనమాలు నేర్చుకున్న ఆయన రాముడిగా, కృష్ణుడిగా, చింతామణి నాటకంలో భవానీగా, బాలనాగమ్మలో బాలవర్ధిగా, గయోపాఖ్యానంలో గయుడిగా, యయాతిగా అనితరసాధ్యమైన నటనతో అందరి మనసులను దోచుకున్నారు. రంగస్థల ఉద్దండులైన షణ్ముఖి ఆంజనేయరాజు, పీసపాటి నరసింహామూర్తి, ఏబీ సుబ్బారావు, ఆచంట వెంకటరత్నం నాయుడు వంటి వారితో కలిసి నటించిన ఆయన ఈ ఏడు జిల్లా స్థాయి బళ్లారి రాఘవ అందుకుంటున్నారు.

బళ్లారి రాఘవ అవార్డు ప్రతిష్టాత్మకం



నాటక రంగానికి విశేష కృషి చేసిన వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అనంత లలిత కళా పరిషత్తు ఏటా నిర్వహిస్తోంది. బళ్లారి రాఘవ అవార్డును సుప్రసిద్ధులైన నటీనటులకు ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర అవార్డు, జిల్లా అవార్డు అంటూ వేర్వేరుగా ఇస్తున్నారు. ఈసారి రాష్ట్ర స్థాయి అవార్డుకు నేను ఎంపిక కావడం ఆనందంగా ఉంది. నాటక రంగంలో మేరునగధీరుడని పేరొందిన బళ్లారి రాఘవ ఆశయాలను పాటించడం ద్వారా రంగస్థలానికి పూర్వ వైభవం రావాలన్నది ఆకాంక్ష.

– రాముడు, బళ్లారి రాఘవ రాష్ట్ర స్థాయి అవార్డుగ్రహీత

రాఘవ లాంటి వారు మళ్లీ పుట్టరు



జిల్లా కీర్తిని దేశ, విదేశాలకు పాకించిన బళ్లారి రాఘవకు రంగస్థల నటులందరూ ఎంతో రుణపడి ఉన్నారు. నాటకాలే కాకుండా సినిమాల్లోనూ రాణించిన రాఘవ పేరుపై ఇచ్చే అవార్డుల్లో జిల్లా స్థాయి పురస్కారాన్ని అందుకుంటున్నందుకు అదృష్టంగా భావిస్తున్నా. అలాంటిది ఎన్నో పాత్రలు నన్ను వరించి వచ్చాయి. రాఘవ అవార్డుతో మరింత బాధ్యత పెరిగిందనుకుంటున్నా. బళ్లారి రాఘవ పేరుపై ప్రభుత్వాలు మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలి.

– సంగాల నారాయణస్వామి, బళ్లారి రాఘవ జిల్లా స్థాయి అవార్డుగ్రహీత

తిరుమల సమాచారం



తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వెళ్లింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

కసాపురం ఆలయ సమాచారం



గుంతకల్లు రూరల్: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామివారికి ఆదివారం నిర్వహించే పూజల వివరాలు.

- వేకువజామున 4.15 గంటలకు స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం.
- 5.30 గంటలకు అలంకరణ నిజరూప దర్శనం.
- ఉదయం 6.30 గంటలకుప్రత్యేక పుష్పాలంకరణ, నిత్య పూజలతో భక్తులకు దర్శనం.
- ఉదయం 11.30 గంటలకు మహా నివేదన.
- మధ్యాహ్నం 12.30 గంటలకు మహా మంగళహారతి. అనంతరం ఆలయం మూసివేత.
- మధ్యాహ్నం 2 గంటల నుంచి పూజలు
- రాత్రి 8.30 గంటలకు మహామంగళ హారతితో ఆలయం మూసివేత.

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవులు, పశ్చిమ తీరప్రాంతాలు, మధ్య మహారాష్ట్ర, పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు గుజరాత్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాయువ్య మైదానాలు, తూర్పు రాజస్థాన్, మధ్య, తూర్పు భారతదేశంలోని ఇతరప్రాంతాల్లో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.

అనంతపురం వాతావరణం

గరిష్టం కనిష్టం

33.8°/24.7°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	29.6	26.0
కోల్‌కతా	32.7	27.2
బెంగళూరు	28.6	20.3
ముంబై	27.8	25.6
చెన్నై	34.3	24.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
నెల్లూరు	34.6/28.0	కర్నూలు	29.1/23.2
చిత్తూరు	34.4/26.2	నల్లగొండ	28.6/23.4
తిరుపతి	34.4/26.2	గుంటూరు	28.2/24.0
అనంతపురం	33.8/24.7	కాకినాడ	27.5/24.7
శ్రీకాకుళం	32.5/25.5	ఖమ్మం	27.0/19.4
విజయనగరం	32.5/25.5	కరీంనగర్	26.2/23.3
కడప	31.2/24.5	వరంగల్	26.1/24.0
ఒంగోలు	29.8/24.9	నిజామాబాద్	26.0/23.5
ఏలూరు	29.8/24.6	మహబూబ్‌నగర్	26.0/22.5
రాజమండ్రి	29.8/24.6	ఆదిలాబాద్	26.0/21.3
తాడేపల్లిగూడెం	29.8/24.6	హైదరాబాద్	25.7/21.9
విశాఖపట్నం	29.3/26.0	రంగారెడ్డి	25.7/21.1
విజయవాడ	29.1/24.1	మెదక్	25.4/21.5

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 జ్యాక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 భవిత
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
రా.07.30 స్టార్ స్టార్ సూపర్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్

ఉ.07.00 మాధవయ్యగారి మనవడు
ఉ.09.30 సరోజ
మ.12.00 మేడమ్
సా.06.00 విజయేంద్ర వర్మ
రా.09.00 లంకేశ్వరి




మూవీస్ నౌ

ఉ.08.30 సిండ్రెల్లా
ఉ.10.35 టాయ్ స్టోరీ
మ.03.05 బిగ్ హీరో 6
సా.07.15 మోడరన్ టైమ్స్
రా.09.00 యాంట్-మ్యాన్



హెచ్‌బీవో

ఉ.06.00 ఆల్మోస్ట్ హీరోస్
ఉ.09.49 కుంగ్‌ఫు పాండా
మ.01.21 13 అవర్స్
సా.06.17 ద డార్క్ నైట్
రా.09.00 పాన్




స్టార్ మూవీస్

ఉ.06.15 బ్యాటిల్ ఎర్త్
ఉ.09.45 ద ఇంక్రెడిబుల్స్
మ.01.57 మేజ్ రన్నర్
సా.04.36 హోమ్ అలోన్ 3
సా.06.51 కుంగ్‌ఫు హ్యాసిల్



మా మూవీస్

ఉ.07.00 బిగ్‌బాస్ మారథాన్
మ.12.00 రాజుగారి గది
మ.03.00 ప్రేమిస్తే
సా.05.00 యమదొంగ
రా.10.30 తీన్‌మార్



జీ సినిమా

ఉ.07.59 ఫైటర్ నం.1
ఉ.10.21 ఏ ఫ్లయింగ్ జాట్
మ.01.37 హమ్ ఆప్‌కే హై కౌన్
సా.06.05 ఎంటర్‌టైన్‌మెంట్
రా.09.00 సింగ్ ఈజ్ బ్లింగ్

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు :

అనంతపురం న్యూసిటీ- బాలకృష్ణారావు : 9885656873
అనంతపురం అర్బన్- విజయభాస్కర్ : 9010312451
అనంతపురం సిటీ - మంజునాథ : 9441888612
అనంతపురం సెంట్రల్- రమణారెడ్డి : 8885845631
అనంతపురం టౌన్- మున్వర్‌బాషా : 9010311197
అనంతపురం ఎడ్యుకేషన్- నగేష్ : 9010756716
అనంతపురం అగ్రికల్చర్- రామలింగారెడ్డి : 9010310799
అనంతపురం కల్చరల్- మురళీకృష్ణ : 9010748990



అధికారుల నిర్లక్ష్యం...

రోగులకు శాపం



రోగుల కోసం వాడాల్సిన స్ట్రెచర్లను దుప్పట్లు తీసుకెళ్లేందుకు వాడుతున్న దృశ్యం



స్ట్రెచర్ చక్రం విరిగిపోవడంతో మరో స్ట్రెచర్‌ను తీసుకొచ్చి వృద్ధురాలిని తీసుకెళ్తున్న దృశ్యం



అనంతపురం మెడికల్:

అధికారుల నిర్లక్ష్యం రోగుల పాలిట శాపంగా మారుతోంది. వైద్యం కోసం సర్వజనాస్పత్రి వచ్చి నడవలేని స్థితిలో ఉన్న వారి కోసం కనీసం స్ట్రెచర్లు కూడా ఏర్పాటు చేయలేని దయనీయ పరిస్థితి నెలకొంది. ఇటీవల జేఎన్ టీయూ సమీపంలోని ఓ ఆశ్రమంలో ఉంటున్న వృద్ధురాలికి అనారోగ్యం చేసింది. దీంతో ఆశ్రమ నిర్వాహకులు ఆస్పత్రికి తీసుకురాగా ఆమెను ఐడీ (వాంతులు, విరోచనాల)వార్డుకు రెఫర్ చేశారు. అక్కడే ఉన్న స్ట్రెచర్‌లో ఆమెను తీసుకెళ్తుండగా కొద్ది దూరంలోనే స్ట్రెచర్‌కు ఉన్న చక్రం విరిగిపోయింది. ముందుకు తీసుకెళ్లలేని పరిస్థితి. గంటలకు పైగా అక్కడే నిరీక్షిస్తే చివరకు ఓ యువకుడు మరో స్ట్రెచర్‌ను తీసుకొచ్చి సదరు వృద్ధురాలిని వార్డుకు తీసుకెళ్లాల్సి వచ్చింది. ఇలా స్ట్రెచర్లు, వీల్‌చైర్ల కోసం నిత్యం పదుల సంఖ్యలో రోగులు ఇబ్బందులు పడుతున్నా ఉన్నతాధికారులకు పట్టడం లేదు. సర్వజనాస్పత్రిలోని వివిధ వార్డులకు మందులు, రంగుల దుప్పట్లు తరలించేందుకు స్ట్రెచర్లను వాడుతుండడంతో అవి మూన్నాళ్లకే విరిగిపోతున్నాయి. ఇప్పటికే ఎక్స్‌రే గది పక్కన ఓ స్ట్రెచర్ విరిగిపోయి ఉంది. 20 రోజులైనా దాన్ని పట్టించుకునే వారు కరువయ్యారు.

నాణ్యత ప్రమాణాలు పాటించాలి

అనంతపురం న్యూసిటీ: ఏపీఎండీపీ పైప్‌లైన్ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని నగరపాలక సంస్థ ఎస్‌ఈ నాగమోహన్ పేర్కొన్నారు. శనివారం జీసస్‌నగర్‌లో జరుగుతున్న డీఐ పైప్‌లైన్ టెస్టింగ్ తీరును ఆయన నిశితంగా పరిశీలించారు. పైప్‌లైన్ పనులు జరిగే సమయంలో సంబంధిత సైట్ ఇంజినీర్లు తప్పక అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఎస్‌ఈ వెంట ఏఈ సుభాష్ తదితరులు ఉన్నారు.

మంత్రి ఆదిని బర్తరఫ్ చేయాలి

అనంతపురం న్యూటౌన్: దళితులపై దిగజారుడు వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డికి రిజర్వేషన్ల గురించి మాట్లాడే నైతిక హక్కులేదని, ఆయన్ను వెంటనే మంత్రి మండలి నుంచి బర్తరఫ్ చేయాలని మాల మహానాడు నాయకులు డిమాండ్ చేశారు. మంత్రి వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి మాలమహానాడు అధ్యక్షుడు ఓబులేసు నేతృత్వంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గరగపర్రులో దళితులను సాంఘిక బహిష్కరణకు గురవడం, ప్రకాశం జిల్లాలో దళితుల భూములను లాక్కొవడం, ఇలా ప్రతి చోటా దళితులను అణగదొక్కే పరిస్థితులు చోటు చేసుకుంటున్నాయని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో టీడీపీకి ఎస్సీ, ఎస్టీలు తగిన బుద్ధి చెబుతారని చెప్పారు. కార్యక్రమంలో బండి రవికుమార్, తిమ్మరాజు, సురేష్‌బాబు, రాజశేఖర్, నాగరాజు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

డ్రాఫ్ట్స్‌మన్‌కు సన్మానం



డ్రాఫ్ట్స్‌మన్ కృష్ణారావును సన్మానిస్తున్న కమిషనర్, కాంట్రాక్టర్లు

అనంతపురం న్యూసిటీ: కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగపాలక సంస్థలో డ్రాఫ్ట్స్‌మన్‌గా పని చేస్తున్న కృష్ణారావును శనివారం సన్మానించారు. ఈ నెల నగరంలో జరిగిన స్వాతంత్య్రదినోత్సవ వేడుకల్లో (15వ తేదీ) డ్రాఫ్ట్స్‌మన్ ఉత్తమ ఉద్యోగిగా అవార్డు పొందిన విషయం విధితమే. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కమిషనర్ మాట్లాడుతూ అంకితభావంతో పనిచేస్తే తప్పక గుర్తింపు ఉంటుందన్నారు. తొందరపెడితే పనులు కావని కాంట్రాక్టర్లను హెచ్చరించారు. ఓ పద్ధతి ప్రకారం(ఈ ఆఫీస్) ద్వారానే ఫైల్ ముందుకుసాగాలని సూచించారు. అనంతరం డ్రాఫ్ట్స్‌మన్‌ను అధి కారులు, కాంట్రాక్టర్లు సన్మానించారు. కార్యక్రమంలో ఎస్‌ఈ నాగమోహన్, ఈఈలు రామ్మోహన్‌రెడ్డి, నారాయణ, కాంట్రాక్టర్స్ అసో సియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వేణుగోపాల్‌రెడ్డి, రత్నమయ్య, నాయకులు ప్రభాకర్‌రావు, కృష్ణమూర్తి, టోపీ వెంకటేష్ పాల్గొన్నారు.

ఈ-ఆఫీస్ విధానంపై అవగాహన

అనంతపురం న్యూసిటీ: నగరపాలక సంస్థలోని వివిధ సెక్షన్లలో విధులు నిర్వర్తించే ఉద్యోగులకు నగరపాలక సంస్థ కార్యాలయంలో ఈ ఆఫీస్‌పై అకౌంటెంట్ రమేష్ శనివారం అవగాహన కల్పించారు. ప్రొజెక్టర్ ద్వారా ఫైలను ఏవిధంగా అధికారులకు పంపాలి, సకాలంలో సమస్యను ఎలా పరిష్కరించాలో నిశితంగా వివరించారు. ప్రతి ఫైల్ ఈ ఆఫీస్ ద్వారానే రావాలని కమిషనర్ పీవీవీఎస్ మూర్తి ఉద్యోగులకు స్పష్టం చేశారు. ఫైల్ లేదని జాప్యం చేస్తే మాత్రం ఉపేక్షించేది లేదని చెప్పారు. సకాలంలో సమస్యలను నివృత్తి చేయకపోతే వేతనాల్లో కోత పడుతుందని హెచ్చరించారు. డిప్యూటీ కమిషనర్ సన్యాసిరావు మాట్లాడుతూ ప్రజలకు సైతం ఈ ఆఫీస్ విధానాన్ని తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కార్యదర్శి జ్యోతిలక్ష్మి, ఆర్‌ఓలు సుజాత, లక్ష్మీదేవి, ఆర్‌ఐలు మురళీ, వేణు, నాగరాజు, కుళ్లాయప్ప, పెద్దక్క, తదితరులు పాల్గొన్నారు.

రూహీన్సీరాణికి డాక్టరేట్

ఎస్కేయూ: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలోని ఫిజిక్స్ విభాగంలో పరిశోధన చేసిన డి.రూహీన్సీరాణికి శనివారం డాక్టరేట్ ప్రదానం చేశారు. ప్రొఫెసర్ టి.సుబ్బారావు పర్యవేక్షణలో 'స్టడీస్ ఆన్ ఫిజికల్ ప్రాపర్టీస్ ఆఫ్ జిరోకోనిమ్ టిటానెట్ థిన్ ఫిల్మ్ డిపాజిటెడ్ బై రియాక్టీవ్ డీసీ మ్యాగ్నట్రాన్ కో-స్పటరింగ్ అనే అంశంపై పరిశోధన చేశారు.

మట్కా, పేకాటరాయుళ్ల అరెస్ట్

అనంతపురం సెంట్రల్: పాతూరులో ఇద్దరు మట్కా రాయుళ్లు, ఏడుగురు పేకాట రాయుళ్లను శనివారం వన్‌టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.6 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. మట్కా నిర్వహిస్తున్న ఇద్దరిని నుంచి రూ.1,200 స్వాధీనం చేసుకున్నారు.

ఎస్కేయూలో పలు కీలక పదవుల భర్తీ



కొత్తగా నియామకం పొందిన వారితో వీసీ రాజగోపాల్

ఎస్కేయూ: అనుభవాన్ని ప్రాధాన్యంగా తీసుకుని వర్సిటీలోని పలు కీలక పదవులను శనివారం భర్తీ చేశారు. డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్‌గా ప్రొఫెసర్ ఎస్.తిమ్మానాయక్, యూజీసీ డీన్‌గా ప్రొఫెసర్ ఎంపీఎస్ శుభ, ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ కృష్ణ కుమారి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి.గంగాధరయ్యలను నియామకం చేశారు. ఈ మేరకు ఎస్కేయూ వీసీ ప్రొఫెసర్ రాజగోపాల్ ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సుధాకర్ బాబు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. నూతనంగా పదవుల్లో నియామకం అయిన వారిని వీసీ అభినందించారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన

అనంతపురం సెంట్రల్: నగరంలో సాయినగర్‌లోని సాయి డెంటల్ హాస్పిటల్‌లో శనివారం అగ్నిమాపకశాఖ అధికారులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించినప్పుడు కార్బన్ డైఆక్సైడ్ సిలిండర్ల ద్వారా మంటలను ఎలా అదుపు చేయాలన్న దానిపై అవగాహన కల్పించారు. ప్రతి ఆస్పత్రిలోనూ అగ్ని నియంత్రణ పరికరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ లింగమయ్య, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినులకు సన్మానం



మాట్లాడుతున్న ఐద్వా జిల్లా కార్యదర్శి సావిత్రి

అనంతపురం ఎడ్యుకేషన్: పెయింటింగ్, టేబుల్ టెన్నిస్‌లో సత్తా చాటిన విద్యార్థినులకు శనివారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ మేరకు స్థానిక నలంద జూనియర్ కళాశాలలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. టేబుల్ టెన్నిస్‌లో సత్తా చాటిన ధార్మిక్, హాసిని, శ్రేష్ఠ, హిమప్రియ, నాగశ్రావణి జాతీయస్థాయిలో బంగారు పతకాలు సాధించారు. అలాగే నేహా అన విద్యార్థిని పెయింటింగ్, హ్యాండ్‌రైటింగ్‌లో అంతర్జాతీయ స్థాయిలో బహుమతి సాధించింది. వీరిని పలువురు అభినందించారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి సావిత్రి, ఐద్వా నగర అధ్యక్ష, కార్యదర్శులు యమున, చంద్రిక, రామాంజనమ్మ, ఉమ, నలంద కళాశాల ప్రిన్సిపల్ మాధవరావు, ఏఓ బాలకృష్ణ, ఎస్‌ఎఫ్ఐ నాయకులు రమేష్, సూర్యచంద్ర పాల్గొన్నారు.

నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

జేఎన్‌టీయూ: మారుతున్న అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సాంకేతిక నిపుణులు భరుణ్ కుమార్, రాము మోలిత్ అన్నారు. అనంతలక్ష్మీ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం 'ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ ఐటీ ఇండస్ట్రీ' అనే అంశంపై నేషనల్ వర్క్‌షాపు నిర్వహించారు. నూతన సాంకేతిక అంశాలపై మెలకువలు వివరించారు. పోటీ ప్రపంచానికి దీటుగా అవసరమైన భావ వ్యక్తీకరణ నైపుణ్యాలు పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో అనంతలక్ష్మీ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్ బాబు, కంప్యూటర్ సైన్సెస్ విభాగాధిపతి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మనో వికాసం

- జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ కృష్ణయ్య



పోటీలను ప్రారంభిస్తున్న జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ కృష్ణయ్య



కబడ్డీ పోటీల్లో తలపడుతున్న బాలురు

అనంతపురం సప్తగిరి సర్కిల్:

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ కృష్ణయ్య అన్నారు. క్విట్ ఇండియా ఉద్యమానికి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శనివారం స్థానిక అశోక్‌నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో బీజేవైఎం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. ప్రారంభోత్సవానికి రిజిస్ట్రార్‌తోపాటు బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంకాల్‌రెడ్డి, సెన్సార్‌బోర్డు మెంబర్ శ్రీనివాస్‌రెడ్డి, డీఎస్‌డీఓ బాషామోహిద్దీన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కబడ్డీ లాంటి గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు ఇలాంటి టోర్నీలను నిర్వహించడం హర్షణీయమన్నారు. మన జాతీయ కబడ్డీ జట్టు ప్రపంచంలోని అన్ని జట్ల కన్నా బలంగా ఉందన్నారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు హరిష్‌రెడ్డి మాట్లాడుతూ రెండు రోజుల పాటు సాగే ఈ టోర్నీలో జిల్లా నలుమూలల నుంచి 32 బాలుర జట్లు, 15 బాలికల జట్లు పాల్గొంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేసు, ఉపాధ్యక్షుడు సయ్యద్‌బాబా, జిల్లా కార్యదర్శులు రమేష్, వినోద్‌కుమార్, నగర అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, పీడీ చంద్రమోహన్, పీఈటీలు పాల్గొన్నారు.

సెమీస్‌కు చేరిన బాలికల జట్లు

మొదటి రోజు కబడ్డీ పోటీల్లో బాలికల విభాగంలో ఎస్‌ఎస్‌బీఎన్ డిగ్రీ కళాశాల, కేజీబీవీ కూడేరు, ఆర్డీటీ ఆత్మకూరు, ఎస్‌కేపీ డిగ్రీ కళాశాల గుంతకల్లు జట్లు సెమీస్‌కు చేరాయి. బాలుర విభాగంలో రాత్రి వరకూ క్వార్టర్ ఫైనల్స్ పోటీలు జరుగుతూనే ఉన్నాయి. ఆదివారం సెమీ ఫైనల్, ఫైనల్ పోటీలు నిర్వహిస్తారు.

వాస్తవాలకు ప్రతిబింబం ఛాయా చిత్రాలు

ఫొటోగ్రఫీ డేలో ఎస్పీ



ఫొటో గ్యాలరీని పరిశీలిస్తున్న ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్

అనంతపురం రూరల్:

వాస్తవాలను ప్రతిబింబించే శక్తి ఛాయాచిత్రాలకే ఉందని ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం ప్రపంచ ఫొటోగ్రఫీ డేను ఫొటో జర్నలిస్టు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను ఎస్పీ ప్రారంభించారు. ఫొటోను చూస్తే వార్త చదవడానికన్నా ముందే విషయం అర్థం చేసుకోవచ్చన్నారు. ఫొటో వాస్తవాలకు సజీవ సాక్ష్యంగా నిలుస్తోందన్నారు. సమాజంలోని వాస్తవ పరిస్థితులను కళ్లకు కట్టినట్లుగా ఫొటోలు తీసి సమాజాన్ని చైతన్యవంతులను చేయడంలో ఫొటో జర్నలిస్టులు చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. సమాచార శాఖ ఏడీ జయమ్మ మాట్లాడుతూ వృత్తి ధర్మాన్ని నిర్వర్తించడంలో ఫొటో జర్నలిస్టులు క్షేత్రస్థాయిలో రాత్రింబవళ్లు కష్టపడుతుంటారని అభినందించారు. ఫొటో ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన ఛాయాచిత్రాలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఫొటో జర్నలిస్టుల సంఘం నాయకులు పట్నం మారుతిప్రసాద్, మహబుబ్‌బాషా, డానియేల్, ఆజాద్, శ్రీకృష్ణ, హరి, ప్రసాద్, జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనం విజయానికి సోపానం

- చదువు – ఎదుగు కార్యక్రమంలో కలెక్టర్ వీరపాండియన్



విద్యార్థినికి పుస్తకం అందజేస్తున్న కలెక్టర్ వీరపాండియన్

అనంతపురం న్యూసిటీ: పుస్తక పఠనం విజయానికి సోపానమని, దీనివల్ల మానసిక పరిపక్వత వస్తుందని కలెక్టర్ వీరపాండియన్ అన్నారు. స్థానిక రాజేంద్ర నగర పాలకోన్నత పాఠశాలలో శనివారం చదువు – ఎదుగు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎందరో రచయితలు, సంఘ సంస్కర్తలు సమాజాన్ని మేల్కొలిపేందుకు విలువైన రచనలు రాశారన్నారు. పురాణాలు, సైన్స్, ఫిక్షన్, చరిత్ర తదితర అంశాలను అందులో విపులంగా అందుబాటులో ఉంచారన్నారు. విద్యార్థులు వారికి నచ్చిన పుస్తకాలు చదివి ఇతరులకు తెలిపేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థుల్లో ఎటువంటి బెరుకు లేకుండా వారు అర్థం చేసుకున్న విషయాలను ఇతరులకు చెప్పడం ద్వారా వారిలో సమాచార నైపుణ్యాలు పెరుగుతాయన్నారు. జేసీ – 2 ఖాజామొహిద్దీన్ మాట్లాడుతూ జ్ఞాన సముపార్జనే గొప్ప సంపదని, విద్యార్థులకు నచ్చిన పుస్తకాలు చదివి చర్చించడం ద్వారా వారిలోని సృజనాత్మకత బయటకు వస్తుందని చెప్పారు. రచయితలు ఏలూరు వెంగన్న, రాజారాం, మల్లెల నరసింహమూర్తి, నాగేందర్ ఈ కార్యక్రమం గురించి ప్రసంగించారు. కలెక్టర్ వారిని సన్మానించారు. అలాగే ఆయన 'గోరంత దీపాలు' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు.

నైపుణ్యం లేకే ఉద్యోగాలు రావడం లేదు



మాట్లాడుతున్న రెక్టార్ లజపతిరాయ్

ఎస్కేయూ: యువతలో నైపుణ్యాలు లోపించడం వల్లే ఉద్యోగ అవకాశాలు సన్నగిల్లుతున్నాయని ఎస్కేయూ రెక్టార్ ప్రొఫెసర్ హెచ్.లజపతిరాయ్ అన్నారు. ఆయా కళాశాలలు విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించేలా తగిన శిక్షణ ఇవ్వాలని, అధ్యాపకులు ఆ దిశగా కృషి చేయాలని కోరారు. అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలోని మహాత్మాజ్యోతిరావు పూలే భవనంలో ఇంజినీరింగ్, ఫార్మసీ విద్యార్థులకు కెరీర్ ప్లానింగ్ అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రెక్టార్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ పూర్తి చేసిన వారిలో కేవలం 15 శాతం మందికి మాత్రమే ఉపాధి అవకాశాలు దక్కుతున్నాయని చెప్పారు. కంపెనీల అవసరాలకు తగ్గట్టు అభ్యర్థుల్లో నైపుణ్యాలు లేకపోవడం వల్లే ఉద్యోగాలకు ఎంపిక కావడం లేదన్నారు. అనంతరం అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ నేషనల్ డైరెక్టర్ రమేష్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులకు విదేశీ విద్య, ఉద్యోగ విషయాల్లో సహకారం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్కేయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.రాఘవేంద్ర రావు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రఘు, అమెరికన్ అసోసియేషన్ ప్రోగ్రెసివ్ ప్రతినిధులు పి.రత్నాకర్, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

విద్య/ ఉద్యోగ సమాచారం

బీఏఎస్ మిగులు సీట్ల భర్తీకి రేపటి నుంచి కౌన్సెలింగ్

అనంతపురం ఎడ్యుకేషన్: బెస్ట్ అవైలబుల్ స్కూల్ (బీఏఎస్) పథకం ద్వారా ఎంపిక చేసిన ప్రైవేట్ పాఠశాలల్లో (1, 5 తరగతులు) ఎస్సీ విద్యార్థుల ప్రవేశాలకు గతంలో కౌన్సెలింగ్ నిర్వహించగా మిగిలిపోయిన సీట్ల భర్తీకి సోమవారం నుంచి కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు రోశన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఆ మేరకు ప్రభుత్వం నుంచి అనుమతులు కూడా వచ్చాయన్నారు. ఇప్పటికే సెల్‌ఫోన్లకు మెసేజ్‌లు అందిన వారు ఈనెల 21 నుంచి 23 వరకు జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ డీడీ కార్యాలయంలో కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని సూచించారు. విద్యార్థుల జనన, కుల, వార్షిక ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, నేటివిటీ, రేషన్‌కార్డు, స్టడీ సర్టిఫికెట్ (5వ తరగతి పిల్లలకు), ఆధార్‌కార్డు తీసుకురావాలన్నారు. సర్టిఫికెట్ల పరిశీలన పూర్తయ్యాక 24వ తేదీ సీట్లు కేటాయిస్తామన్నారు. 1వ తరగతిలో 34 సీట్లు, 5వ తరగతిలో 69 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు.

సజావుగా గ్రూప్ - 1 మెయిన్స్

- అభ్యర్థుల హాజరు 64 శాతం
- 668 అభ్యర్థులకుగానూ 441 మంది హాజరు
- 247 మంది గైర్హాజరు

అనంతపురం అర్బన్: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రూప్ – 1 మెయిన్స్ పరీక్ష రెండో రోజు శనివారం సజావుగా సాగింది. అభ్యర్థులు 64 శాతం హాజరయ్యారు. స్థానిక ఎస్‌ఎస్‌బీఎన్ డిగ్రీ కళాశాల, ఎస్‌బీఎన్ జూనియర్ కళాశాలలో పేపర్ – 1 పరీక్షకు 668 అభ్యర్థులకు గానూ 441 మంది హాజరయ్యారు. 247 మంది గైర్హాజరయ్యారు. ఏపీపీఎస్సీ అధికారులు బీ.సీహెచ్.ఎన్.కుమార్‌రాజ్, వసంతకుమార్, సురేశ్‌బాబు పర్యవేక్షించారు. లైజన్ అధికారిగా సురేశ్‌బాబు, అసిస్టెంట్ లైజన్ అధికారులుగా జయరాముడు, నాగభూషణం వ్యవహరించారు. కేంద్రాల వద్ద పోలీసు భద్రత కల్పించారు. ప్రవేశద్వారం వద్ద అభ్యర్థులను తనిఖీ చేసి సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు లేవని నిర్ధారించుకున్న తర్వాత కేంద్రంలోకి అనుమతించారు. సోమవారం పేపర్ – 2 ఉంటుందని అధికారులు తెలిపారు.

'మూతబడి'కి టీచర్ నియామకం

సాక్షి ఎఫెక్ట్..

చిలమత్తూరు: మండలంలోని సోమఘట్ట పంచాయతీ చెరువుకిందపల్లి పాఠశాలకు చెరువు ముందరపల్లి పాఠశాల ఉపాధ్యాయురాలు సరస్వతిని నెలరోజుల పాటు డిప్యూటేషన్‌పై పంపినట్లు ఎంఈఓ సురేష్‌బాబు తెలిపారు. శనివారం 'మూత బడి' అనే శీర్షికన చెరువుకిందపల్లి పాఠశాలలో టీచర్ లేరంటూ ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. రెగ్యులర్ టీచర్‌ను నియమించడానికి చర్యలు తీసుకుంటామన్నారు.

నేడు వయోజన పరీక్ష

అనంతపురం ఎడ్యుకేషన్: సాక్షర భారత్ మిషన్ ద్వారా ఆదివారం జిల్లా వ్యాప్తంగా 479 గ్రామ పంచాయతీల్లో వయోజన పరీక్ష నిర్వహిస్తున్నట్లు సాక్షర భారత్ డెప్యూటీ డైరెక్టర్ ఉమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్య ఏదైనా 3 గంటల వ్యవధిలో పరీక్షలకు హాజరు కావాలని అభ్యర్థులకు సూచించారు. 14వ దశ ఎన్‌ఐఓఎస్ పరీక్షల్లో ఉత్తీర్ణులు కానివారు, గైర్హాజరైనవారు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

ఏపీఆర్‌ఎస్‌కు స్వచ్ఛ విద్యాలయ్ పురస్కారం



పరిగి: మండలంలోని కొడిగెనహళ్లి ఏపీఆర్‌ఎస్ ఎక్సలెంట్ పాఠశాలకు జాతీయస్థాయిలో స్వచ్ఛ విద్యాలయ పురస్కార్ అవార్డు వచ్చినట్లు ప్రిన్సిపల్ వాసుదేవరెడ్డి తెలిపారు. ప్రధాని పిలుపునందుకుని స్వచ్ఛభారత్ స్ఫూర్తితో తమ పాఠశాలను విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం కలిసి పాఠశాలగా తీర్చిదిద్దామన్నారు. జాతీయస్థాయి అధికారులు ఇక్కడికొచ్చి పరిశీలించి ఈ పురస్కారానికి ఎంపిక చేశారన్నారు. సెప్టెంబర్ 1వ తేదీ ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోనున్నట్లు తెలిపారు.

కూలీల సొమ్ము ఏమాయె!

- జిల్లా వ్యాప్తంగా సస్పెండ్‌లో రూ.15.67 కోట్లు
- 95 వేల మంది కూలీలకు పడని డబ్బు
- బోగస్ అకౌంట్లతో నిధుల స్వాహా యత్నమే కారణం
- 'ఆధార్' అనుసంధానంతో బెడిసికొడుతున్న వైనం

అనంతపురం టౌన్:

వలసల్ని నివారించి ఉన్న ఊరిలోనే ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకం అక్రమార్కులకు వరంగా మారుతోంది. బినామీ ఖాతాలు తెరిచి గుట్టుచప్పుడు కాకుండా నిధులు స్వాహా చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా రెండున్నరేళ్ల వ్యవధిలో ఏకంగా రూ.15 కోట్లకు పైగా ఉపాధి కూలి సొమ్ము 'సస్పెండ్' అయింది. సుమారు 95 వేల మంది కూలీలకు ఈ డబ్బు చెల్లించాల్సి ఉందని రికార్డుల్లో ఉన్నా అసలు కథ వేరేలా ఉంది. సగానికి పైగా కూలీల సొమ్మును బోగస్ అకౌంట్లలో వేసుకునేందుకు క్షేత్రస్థాయి అధికారులు స్కెచ్ వేశారు. అయితే 'ఆధార్' అనుసంధానంతో ఈ వ్యూహం బెడిసికొట్టినట్లు స్పష్టమవుతోంది. సస్పెండ్‌లో ఉన్న సొమ్మును క్లెయిం చేసుకోవడానికి ఎవరూ ముందుకు రాకపోవడం దీనికి బలం చేకూరుస్తోంది.



ఉపాధి పనులు చేస్తున్న కూలీలు (ఫైల్)

●క్లెయిం చేసుకునేందుకు వెనుకంజ

గత ఏడాది డిసెంబర్ నుంచి ఆధార్ అనుసంధానమైన బ్యాంక్ ఖాతాలకు నేరుగా వేతనాలను జమ చేస్తున్నారు. పనులు చేస్తున్న కూలీలకు చెల్లించాల్సిన డబ్బు పక్కదారి పట్టకుండా తీసుకొచ్చిన ఈ విధానంతో అక్రమార్కులకు చెక్ పడగా.. నిజంగా పనులు చేసి తమ బ్యాంక్ ఖాతాకు ఆధార్ అనుసంధానం కాని కూలీలకు కొత్త కష్టాలను తెచ్చిపెట్టింది. చాలా మంది కూలీలు తమ అవసరాల నిమిత్తం రెండు, మూడు బ్యాంకుల్లో ఖాతాలు తెరిచారు. ఎంసీసీ (మండల కంప్యూటర్ సెంటర్)ల్లో ఉపాధి కూలీకి సంబంధించి జాబ్‌కార్డు, ఆధార్, బ్యాంక్ ఖాతాలు 'లింక్' చేశారు. తద్వారానే పేమెంట్స్ జనరేట్ చేసే అవకాశం ఉంది. అయితే కూలీల ఖాతాల్లో నగదు పడాలంటే తప్పనిసరిగా బ్యాంక్‌లో ఆధార్ అనుసంధానం కావాలి. ఈ ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో చాలా మందికి వారాల తరబడి వేతనాలు అందడం లేదు. గడిచిన రెండున్నరేళ్ల వ్యవధిలో జిల్లా వ్యాప్తంగా 94,839 మంది కూలీలకు సంబంధించి రూ.1567.57 లక్షల వేతనం సస్పెండ్‌లో ఉంది. ఇందులో 90 రోజులు పైబడి 52,216 మంది కూలీలకు చెందిన రూ.867.45 లక్షలు సస్పెండ్ అయింది. ఈ సొమ్ములో సగానికి పైగా బోగస్ ఉన్నట్లు తెలుస్తోంది. దీని కారణంగానే సొమ్మును క్లెయిం చేసుకునేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు.

●ఈ ఏడాది అదే పరిస్థితి

ఈ ఏడాది ప్రారంభం నుంచి ఆధార్ అనుసంధానమైన బ్యాంక్ ఖాతాల్లోనే నగదు పడేలా కేంద్రం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతానికి జిల్లా వ్యాప్తంగా 993 పంచాయతీల్లో పనులు చేసిన 49,056 మంది కూలీలకు చెందిన రూ.865.9 లక్షలు సస్పెండ్‌లోకి వెళ్లింది. ఇందులో 30 రోజుల్లోగా 32,204 మంది కూలీలకు సంబంధించి రూ.4.70 కోట్లు, 30 నుంచి 60 రోజుల్లోగా 8096 మంది కూలీలకు చెందిన రూ.157.31 లక్షలు, 60 నుంచి 90 రోజుల్లోపు 4647 మంది కూలీలకు గానూ 121.65 లక్షలు సస్పెండ్ అయింది. 90 రోజులకు పైబడి 4109 మంది కూలీలకు గానూ రూ.116.95 లక్షలు సస్పెండ్ అయ్యాయి. ఇందులో ఉపాధి హామీ కింద చేసిన పనులకు సంబంధించి ఏకంగా రూ.6 కోట్లకు పైగా సస్పెండ్ అయింది. ఇందులో ఎక్కువ భాగం బ్యాంకుల్లో 'ఆధార్' అనుసంధానంలో జాప్యం వల్ల పడలేదని తెలుస్తోంది. ఈ క్రమంలోనే గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ నుంచి ఆధార్ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశాలు అందాయి.

బోగస్ ఖాతాల మాయాజాలం

ఉపాధి పనులకు వెళ్లే కూలీలతో గతంలో పుస్తకంలో సంతకాలు చేయించుకుని తపాలా సిబ్బంది నగదు పంపిణీ చేసేవారు. అయితే క్షేత్రస్థాయిలో అక్రమార్కులు తమ చేతివాటం చూపేవారు. దీంతో వేలిముద్రల ఆధారంగా బయోమెట్రిక్ తెచ్చారు. అందులోనూ సమస్యలొచ్చాయి. దీంతో ప్రత్యక్ష నగదు బదిలీకి కేంద్రం శ్రీకారం చుట్టింది. జాబ్‌కార్డు ఉన్న వారందరికీ పీఎంజేడీవై (ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన), వ్యక్తిగత పొదుపు ఖాతా ఏదో ఒకటి ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. జిల్లాలో 1003 పంచాయతీలుండగా గత ఏడాది జూన్ వరకు కూడా 559 పంచాయతీల్లో మాత్రమే కూలీలకు బ్యాంక్ ఖాతాలుండేవి. తక్కిన పంచాయతీల్లో పోస్టాఫీసుల ద్వారానే చెల్లింపులు జరిగాయి. ఈ క్రమంలోనే ఎక్కడికక్కడ బోగస్ ఖాతాలు సృష్టించిన సిబ్బంది.. పనులకు రాని కూలీల పేరుతో సైతం మస్టర్లు సృష్టించి వేతన సొమ్మును ఖాతాల్లోకి వేసుకున్నట్లు తెలుస్తోంది.

ఆల్ మోస్ట్ క్లియర్ చేశాం



సస్పెండ్ అయిన సొమ్మంతా ప్రభుత్వానికి సంబంధించిన ప్రత్యేక ఖాతాలో ఉంటుంది. ఎవరైనా క్లెయిం చేసుకుంటే వాళ్ల ఖాతాల్లో పడుతుంది. చాలా మంది ముందుకు రావడం లేదు. బోగస్ ఖాతాల కారణంగానే ఎక్కువ మొత్తం సస్పెండ్‌లోకొచ్చింది. ఇప్పటి వరకు ఆల్ మోస్ట్ క్లియర్ చేశాం. పనులు చేసినా వేతనం అందని వారుంటే తప్పకుండా సాంకేతిక సమస్యలు తీర్చి న్యాయం జరిగేలా చూస్తాం.

–నాగభూషణం, డ్వామా పీడీ

2015-16

జిల్లా వ్యాప్తంగా 895 పంచాయతీల్లో పనులు చేసిన 12,587 మంది కూలీలకు చెల్లించాల్సిన రూ.178.49 లక్షలు సస్పెండ్‌లో ఉంది. ఉపాధి హామీ కింద 734 పంచాయతీల్లో పనులు చేసిన 5140 మంది కూలీల వేతన సొమ్ము రూ.78.24 లక్షలు సస్పెండ్ అయింది. వాటర్‌షెడ్ పనులకు సంబంధించి 319 పంచాయతీల్లో 5321 మంది కూలీలకు చెందిన రూ.66.22 లక్షలు సస్పెండ్ కాగా ఒక్క కనగానపల్లి మండలంలోనే రూ.15 లక్షలకు పైగా ఉంది. అదే ఏడాది ఉపాధి నిధులతో అటవీ, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులకు సంబంధించి సుమారు రూ.35 లక్షల వరకు సస్పెండ్ అయింది. ఇదంతా కూలీలకు చెల్లించాల్సిన సొమ్మే. అయితే ఎవరూ కూడా క్లెయిం చేసుకోవడానికి రాలేదు.

2016-17

జిల్లాలోని 946 పంచాయతీల్లో 17,971 మంది కూలీలకు చెల్లించాల్సిన రూ.301.59 కోట్లు సస్పెండ్ అయ్యాయి. ఉపాధి పనులకు సంబంధించి రూ.83 లక్షలుండగా.. వాటర్‌షెడ్ కింద చేపట్టిన పనులకు గానూ రూ.1.70 కోట్లు సస్పెండ్ అయ్యాయి. 331 పంచాయతీల్లో చేసిన పనుల్లో చాలా వరకు బినామీలు ఖాతాలతో స్వాహా చేసేందుకు ప్రణాళిక రచించినట్లు స్పష్టమవుతోంది. రొళ్ల మండలంలోని బొమ్మగొండనహట్టి, దొడ్డేరి, గుడ్డుగుర్కి, కాకి, ఎం.రాయాపురం, రత్నగిరి, రొళ్ల పంచాయతీల్లో 2117 మంది కూలీలకు రూ.48 లక్షల వరకు చెల్లించాల్సి ఉందని రికార్డుల్లో ఉన్నా అవన్నీ బోగస్‌వేనని ఇప్పటికే అధికారులు నిర్ధయించారు. కనగానపల్లి మండలంలో ఏడు పంచాయతీల్లోని 734 మంది కూలీలకు రూ.13 లక్షలు, అగళి మండలంలో 487 మందికి రూ.12 లక్షలు అందాల్సి ఉన్నా అంతా సస్పెండ్‌లో పడ్డాయి. వీటిని క్లెయిం చేసుకునేందుకు సైతం ఎవరూ ముందుకు రాలేదు. అటవీశాఖ, పంచాయతీరాజ్ చేపట్టిన పనుల్లోనూ బినామీ బాగోతం నడిచింది. ఏకంగా రూ.53 లక్షల వరకు సస్పెండ్ అవడం గమనార్హం.

ఆధునికీకరణ పనులు వెంటనే చేపట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న వీసీ ప్రొఫెసర్ కె.రాజగోపాల్

ఎస్కేయూ: రూసా(రాష్ట్రీయ ఉచ్ఛతర శిక్షా అభియాన్)పథకం కింద మంజూరైన ఆధునీకరణ పనులను వెంటనే చేపట్టాలని ఎస్కేయూ వీసీ ప్రొఫెసర్ కే.రాజగోపాల్ అన్నారు. శనివారం ఎస్కేయూలో రూసా అడ్వైజయిరీ కమిటీ సమావేశం జరిగింది. క్యాంపస్ కళాశాలల్లోని అన్ని విభాగాల్లోనూ మరుగుదొడ్ల ఆధునీకరణ, రెండు నూతన హాస్టళ్ల నిర్మాణం, లైబ్రరీ డిజిటలైజేషన్, మల్టీమీడియా స్టూడియో నిర్మాణం, డిజిటల్ తరగతులు ప్రధానంగా మంజూరైన వాటిలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో వీటికి ఈ- టెండర్ల ద్వారా నిర్మాణ ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్కేయూ రెక్టార్ ప్రొఫెసర్ హెచ్.లజిపతిరాయ్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కే.సుధాకర్ బాబు, రూసా కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎండీ బావయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇదో దుర్మార్గపు ప్రభుత్వం!



సదస్సులో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ గుంతకల్ నియోజకవర్గ సమన్వయకర్త వెంకట్రామిరెడ్డి



సమావేశానికి హాజరైన జనం

- వైఎస్సార్‌సీపీ గుంతకల్ నియోజకవర్గ సమన్వయకర్త వై.వెంకట్రామిరెడ్డి

పామిడి: ప్రజా వ్యతిరేక విధానాలతో అవినీతి పాలన అందిస్తున్న టీడీపీది దుర్మార్గపు పాలన అని వైఎస్సార్‌సీపీ గుంతకల్ నియోజకవర్గం సమన్వయకర్త వై వెంకట్రామిరెడ్డి అన్నారు. స్థానిక అనిమిరెడ్డి ఫ్యాక్టరీలో శనివారం పామిడి, గుత్తి మండలాల పట్టణ, గ్రామ కమిటీ, బూత్ కమిటీలకు నవరత్నాల పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా వైవీఆర్ విచ్చేసి మాట్లాడారు. పార్టీలకతీతంగా ఎన్నో సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో గూడుకట్టుకున్న మహోన్నత వ్యక్తి దివంగత సీఎం వైఎస్.రాజశేఖరరెడ్డి అన్నారు. నిత్యం ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తున్న జననేత జగన్ తండ్రిబాటలో పయనిస్తున్నారన్నారు. జగన్ సీఎం కావాలన్నది జనం అభిమతం అన్నారు. స్వర్ణయుగం జగన్‌తోనే సాధ్యమన్నారు. అక్రమార్జనతో సంపాదించిన కోట్ల రూపాయల అవినీతి సొమ్మును గుమ్మరించి నంద్యాలలో గెలవాలనుకుంటున్న సీఎం చంద్రబాబు కుయుక్తులను ఓటరు దేవుళ్లు తిప్పి కొట్టి వైఎస్సార్‌సీపీకి విజయం అందించి ధర్మాన్ని గెలిపిస్తారన్న ధీమా వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు ఎం వీరాంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కలూరు దిలీప్‌రెడ్డి, సింగిల్‌విండో ప్రెసిడెంట్ తొత్తిరెడ్డిగారి రామకృష్ణారెడ్డి, కౌన్సిలర్లు మండ్ల శ్యామలా, వడుగూరి రజిత, ఎం కృష్ణవేణి, ఎంపీటీసీలు పద్మావతి, మురళీధర్ రెడ్డి, కన్వీనర్లు బొల్లు వెంకట్రామిరెడ్డి, కే.నారాయణరెడ్డి, జీ నూర్‌మహమ్మద్, సాదక్‌వలి పాల్గొన్నారు.

'స్వచ్ఛతలో అగ్రస్థానంలో నిలుపుదాం'



రైల్వేస్టేషన్‌లో డీఆర్‌ఎం, ఏడీఆర్‌ఎం, ఇతర అధికారుల బృందం

గుంతకల్లు: పరిశుభ్రమైన రైల్వేస్టేషన్‌గా గుంతకల్లును తీర్చిదిద్ది దక్షిణ మధ్య రైల్వేలో ఆదర్శ రైల్వేస్టేషన్‌గా తీర్చిదిద్దుదామని గుంతకల్లు రైల్వే డివిజన్ మేనేజర్ విజయప్రతాప్‌సింగ్ పిలుపునిచ్చారు. స్వచ్ఛత పక్షోత్సవాల్లో భాగంగా శనివారం గుంతకల్లు రైల్వే జంక్షన్‌లో స్వచ్ఛ రైలు–స్వచ్ఛమైన స్టేషన్ అనే నినాదంతో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఆర్‌ఎం విజయప్రతాప్‌సింగ్, ఏడీఆర్‌ఎం ఏవీ సుబ్బరాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా 3,4వ ప్లాట్‌ఫారంలో కలియ తిరిగారు. పరిసరాలను పరిశుభ్రం చేశారు. అలాగే గుంతకల్లు–డోన్ ప్యాసింజర్ రైలులో పర్యటిస్తూ ప్రయాణీకులకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైల్వే ఆస్పత్రి సీఎంఎస్ రమేష్, అడిషనల్ సీఎంఎస్ నజీర్‌హుస్సేన్, ఏఎంఎస్‌డబ్ల్యూ సత్యనారాయణ, స్టేషన్ మాస్టర్ లక్ష్మానాయక్, సీటీఐ వై.ప్రసాద్ తదితరులున్నారు.

చాయ్



తేనీరు.. చాయ్.. టీ.. నేటి యాంత్రిక ప్రపంచంలో ఒత్తిళ్ల ను ఈ ద్రావకం తప్పనిసరిగా మారింది. ఆవేశంగా ఘర్షణ పడుతున్న ఇద్దరి మధ్య ఓ లోనే ఘర్షణ వాతావరణం సమసిపోతోంది. నిరంతర చదువులతో అలసిన మెద చాయ్ అందిస్తే... కాసేపు తర్వాత రెట్టించిన ఉత్సాహంతో పాఠ్యపుస్తకాలను తిర తోంది. మంచికైనా.. చెడుకైనా.. సందర్భం ఏదైనా.. తేనీరు తప్ప నిసరిగా మారింది. అదే చాయ్‌లోని చమక్! ఈ విషయాన్ని గుర్తించిన పలువురు టీ స్టాళ్లు.. కేఫ్‌లు ఏర్పాటు చేసి జోరుగా వ్యాపారం సాగిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఒక్క రోజుకు వివిధ కేంద్రాల ద్వారా రూ. కోటికిపై గా టీ వ్యాపారం సాగుతోందంటే చాయ్‌లోని చమక్ ఏమిటో అర్థం చేసు కోవచ్చు. - అనంతపురం

- రిలీఫ్‌కు కేరాఫ్‌గా మారుతున్న టీకేఫ్‌లు
- రోజురోజుకూ పెరుగుతున్న కేఫ్ సంస్కృతి
- జిల్లా వ్యాప్తంగా రోజూ రూ. కోటి దాటుతున్న టీ వ్యాపారం



ఒకప్పుడు ఆలయాలు, మసీదులు, పార్కుల్లో కూర్చుని యోగక్షేమాలు, కుటుంబ సమస్యలు చర్చించుకుంటూ ప్రజలు గడిపేవారు. రానురానూ పరిస్థితుల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. నలుగురు కలిస్తే చాలు ఓ హోటల్‌కెళ్లి కాఫీ, టీ తాగి వచ్చే వరకు తనివి తీరదు. కాలానుగుణంగా ట్రెండ్‌లో కూడా మార్పు వచ్చింది. ఈ క్రమంలోనే 'కేఫ్ కల్చర్' అనంతను తాకింది. ఇప్పటిదాకా పెద్ద నగరాల్లో మాత్రమే ఉండే ఛాయ్ కేఫ్‌లు నేడు జిల్లాలోనూ విస్తరించాయి. అయితే మిగిలిన ప్రాంతాల కంటే 'అనంత' టీకేఫ్‌లు ప్రత్యేకతను చాటుకుంటున్నాయి.

సువిశాల మైదానంలో..

జిల్లాలో టీ కేఫ్‌లు సువిశాల మైదానంలో ఏర్పాటు చేస్తున్నారు. నీడ కోసం పైభాగాన రేకుల కప్పు వేస్తున్నారు. తక్కినదంతా ఓపెన్‌ప్లేస్‌గా ఉంటుంది. దీనికి తోడు కేఫ్‌లు చాలా వరకూ నగర నడిబొడ్డున ఉండడంతో ఎంత సేపు కూర్చొన్నా అడ్డు చెప్పే వారు ఉండరు. అంతేకాక వైఫై సదుపాయం కూడా అందుబాటులో ఉంచడంతో చాలా మంది కేఫ్‌లలో గడపడంపై ఆసక్తి చూపుతున్నారు. మరీ ముఖ్యంగా బైకులు పెట్టుకునేందుకు కూడా పార్కింగ్ సదుపాయం ఉండడంతో విద్యార్థులు, యువతకు కేరాఫ్‌గా కేఫ్‌లు మారుతున్నాయి. ఈ కేఫ్‌లో ఉన్నంత సేపు ఎవరి లోకం వారిదే. గల్లీ నుంచి ఢిల్లీ వరకూ రాజకీయాలు మాట్లాడుకుంటారు. రియల్ ఎస్టేట్ వ్యాపారాలు, డబ్బు లావాదేవీలు, జీవనోపాధుల గురించి, చర్చ, విద్యాస మాచారం అందిపుచ్చుకోవడం. ఉద్యోగావకాశాలపై చర్చ... ఇలా ఎంత సేపు గడిచిందో కూడా తెలియని స్థితిలో యువతతో పాటు ఉద్యోగ, వ్యాపారులు కేఫ్‌లో గడిపేస్తుంటారు. మరికొందరు స్మార్ట్‌ఫోన్‌లలో ప్రపంచాన్ని చుట్టి వచ్చేస్తారు.



లెమన్, గ్రీన్,బ్లాక్ టీతో పాటు రాగిమాల్ట్‌కు డిమాండ్

నేను 15 ఏళ్లుగా టీమాస్టర్‌గా ఉన్నా. కొన్ని సంవత్సరాల ముందు వరకు టీ, కాఫీ, బూస్ట్, పాలు ఎక్కువగా తాగేవారు. ఇటీవల లెమన్ టీ, గ్రీన్ టీ, బ్లాక్ టీ, రాగిమాల్ట్‌కు గిరాకీ పెరుగుతోంది. మార్నింగ్ వాకర్స్ మొదలుకుని ఈవినింగ్ వాకర్స్ వరకు చాలా మంది వీటినే సేవిస్తున్నారు.

– రమేష్, టీ మాస్టర్, అనంతపురం





నెట్ ఉపయోగపడుతోంది

కేఫ్‌లో ఇంటర్నెట్ బాగా ఉపయోగపడుతోంది. ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్ లాంటి వాటిని వినియోగించుకుంటూ దూర ప్రాంతాల్లో ఉన్న స్నేహితులతో చాటింగ్ చేస్తుంటాం. దీనికితోడు స్నేహితులంతా ఇక్కడే కలుస్తుంటాం. సమకాలీన అంశాలపై చర్చించుకునేందుకు ఇది మంచి వేదికగా మారింది.

– ప్రశాంత్ చిరు ఉద్యోగి, అనంతపురం



ప్రశాంతంగా ఉంటుంది

ప్రస్తుత రోజుల్లో వర్క్ టెన్షన్ ఎక్కువగా ఉంటోంది. కాసేపు ప్రశాంతంగా గడిపేందుకు టీ కేఫ్‌లు బాగా ఉపయోగపడుతున్నాయి. రోజూ తప్పకుండా కేఫ్‌లో ఓ అరగంట కూర్చుని ఓ మంచి కాఫీ తాగి వెళుతుంటాను.

– రాజు ప్రైవేట్ ఉద్యోగి, అనంతపురం

అసలు విషయం పక్కదారి

ప్రపంచ రాజకీయాలు, ఉద్యోగ, వ్యాపార విషయాలపై గంటల తరబడి పదుల సంఖ్యలో భేటీ అయి చర్చించుకునేవారు. చివరకు ఏ విషయంపై స్పష్టత లేకుండానే రూ. వంద నుంచి రూ. 200 వరకూ టీ బిల్లులు చెల్లించి వెళుతుంటారు.



సీసీ కెమరాల నిఘా

కొన్ని కేఫ్‌లు అసాంఘిక కార్యకలాపాలకు వేదికగా మారాయి. పోలీసుల విచారణలో ఈ విషయం వెలుగు చూసింది. దీంతో పోలీస్ ఉన్నతాధికారులు టీకేఫ్ నిర్వాహకులపై నిఘా పెంచారు. ఈ క్రమంలోనే ప్రతి కేఫ్‌లోనూ సీసీ కెమరాలు అమర్చాలని నిర్దిష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దీంతో చాలా కేఫ్‌ల్లో సీసీ కెమరాలు ఏర్పాటు చేశారు. వీటివల్ల మంచి ఫలితాలున్నాయని, గొడవలు, ఇతర ఇబ్బందులు లేకుండా పోయాయని కేఫ్‌ల యాజమాన్యాలు పేర్కొంటున్నాయి.

ఆరోగ్యాన్ని మేలు చేకూర్చే చాయ్

కేవలం టీ, కాఫీ, బూస్ట్‌లకే పరిమితం కాకుండా ఆరోగ్య రక్షణలో భాగంగా వచ్చిన రాగిమాల్ట్, లెమన్ టీ, గ్రీన్‌టీ, అల్లం పాలు, హనీ మిల్క్ తదితర రకాలు ప్రస్తుతం టీ కేఫ్‌ల్లో అందుబాటులో ఉంచారు. రాగిమాల్ట్ ద్వారా శరీరానికి అవసరమైన పోషకాలు పుష్కలంగా లభిస్తున్నాయి. శరీరంలో ఉష్ణాన్ని తగ్గించడంతో పాటు బీపీ, షుగర్ కూడా నియంత్రణలో ఉంచుతుండడంతో రాగిమాల్ట్‌కు డిమాండ్ బాగానే ఉంటోంది.

బ్లాక్ టీ ప్రత్యేకం

బ్లాక్ టీ తాగడం వల్ల మధుమేహం నియంత్రణలో ఉంటుందని పరిశోధకుల అంచనా. బ్లాక్‌టీలో కెఫిన్ ఎక్కువగా ఉంటుంది. ఇతర టీలతో పోల్చుకుంటే ఈ టీ వాసన కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇది తాగడం వల్ల గు సంబంధింత రుగ్మతలు తగ్గుతాయని, ఎము బలపడడంతో పాటు శరీరంపై ఏర్పడే మ లను నివారిస్తుందని నిపుణులు చెబుతున్నా

అల్లం టీ

ఉదయం అల్లం టీ తాగితే ఆ హుషారుగా ఉంటారు. అలా తీసుకోవడం వల్ల ఛాతిలో మం వంటి సమస్యలకు చెక్ ఉంటుందని ఆరోగ్య నిపుణు న్నారు. ఇందులో యాంటి య ఎక్కువగా ఉండడం వల్ల రోజు అల్లం టీ తీసుకుంటే జీర్ణ వ్య గా ఉంటుందని పేర్కొంటున్నా

లెమన్ టీ

రోజూ లెమన్ టీ తాగడం వల్ల ప్రయోజనాలుంటాయని ని లు చెబుతున్నారు. శరీరంలో క్రియలను మెరుగు పరిచే దోహదపడుతుంది. నాడీ వ చురుగ్గా ఉంటుంది. ఒత్తి ఉన్నప్పుడు లెమన్ టీ ఒక తాగితే తక్షణమే రిలాక్స్ వచ్చు.





చమక్!

'అనంత'లోనే 80కు పైగా కేఫ్‌లు

అనంతపురం నగరంలో 2008లో నాలుగైదు కేఫ్‌లతో ప్రారంభమైన ఈ సంస్కృతి నేడు 80కి పైగా చేరుకుంది. మొన్నటిదాకా నగరానికే పరిమితమైన ఈ కేఫ్‌లు ఇప్పుడు తాడిపత్రి, గుంతకల్లు, పామిడి, ధర్మవరం తదితర ప్రాంతాలకూ పాకాయి. జిల్లా వ్యాప్తంగా 150కుపైగా కేఫ్‌లు ఉంటాయని అంచనా. కేవలం టీ, కాఫీ తయారీకి మాత్రమే చిన్నగదిలా ఉంటూ తక్కిన స్థలమంతా ఖాళీగా ఉంటుంది. అందులో వందలాది చైర్లు వేసి ఉంటారు.

రోజూ రూ. కోటికి పైగా టీ వ్యాపారం

జిల్లా వ్యాప్తంగా టీ కేఫ్‌లలోనే రోజుకు సగటున రూ. 40 లక్షల వరకూ టీ వ్యాపారం సాగుతోంది. ఇక హోటళ్లు, టీస్టాళ్లను కలుపుకుంటే రోజుకు రూ. కోటికి పైగా టీ వ్యాపారం సాగుతున్నట్లు సమాచారం. రోజూ 20 లీటర్లు మొదలుకుని 60 లీటర్ల దాకా పాలు ఖర్చయ్యే కేఫ్‌లు కూడా జిల్లాలో ఉన్నాయి.

ఖాళీ స్థలాలకు భద్రత

టీకేఫ్‌ల ఏర్పాటుకు ఖాళీ స్థలం తప్ప గదులు ఏమాత్రం అవసరం లేదు. నిర్మాణ ఖర్చు ఎక్కువ కాదు. అంతేకాక రాబడితో పాటు ఖాళీ స్థలాలకు భద్రత కూడా ఉండడంతో చాలా మంది టీకేఫ్‌ల ఏర్పాటుకు తమ స్థలాలను బాడుగకు ఇస్తున్నారు. ఒక్కో కేఫ్ యజమాని నెలకు రూ. 10 వేలు నుంచి రూ. 30 వేల వరకు అద్దె చెల్లిస్తున్నారు.



నెలకు రూ. 25 వేలు

ఓ ప్రైవేట్ కంపెనీలో మార్కెటింగ్ రెఫ్‌గా పని చేసేవాడిని. ఆ పని వదిలిపెట్టి టీకేఫ్ పెట్టాను. నాతో పాటు మరో ముగ్గురు ఇక్కడ ఉపాధి పొందుతున్నారు. నెలకు అన్ని ఖర్చులు పోనూ రూ. 25 వేలు వరకూ మిగులుతోంది. ఎలాంటి ఇబ్బంది లేదు. ప్రశాంతంగా గడిచిపోతోంది.

– శ్రీకాంత్, గెలాక్సీ టీకేఫ్, అనంతపురం



రోజంతా
ే అల్లం టీ
ట, అజీర్ణం
పెట్టినట్లు
లు చెబుతు
ాక్సిడెంట్స్
ఒక కప్పు
స్థ సక్రమం
ారు.

అనేక
పుణు
జీవ
దుకు
వ్యవస్థ
డిలో
కప్పు
ొంద

ండె
కల
చ్చ
ు.

గ్రీన్ టీ టేస్టే వేరు

రుచితో పాటు పలు రకాలుగా మెరుగైన ఆరోగ్యానికి గ్రీన్ టీ ఉపయోగపడుతోంది. రక్తంలో చక్కెర స్థాయిలను నిర్దిష్టంగా ఉంచుతుంది. గ్రీన్ టీ తాగడం వల్ల మెదడులో చురుకుదనం పెరుగుతుందనే వాదన కూడా ఉంది. కేన్సర్ కారకాలను కూడా వ్యతిరేకించే గుణం ఈ టీ ప్రత్యేకం. కీళ్ల నొప్పుల నివారణతో పాటు రోగనిరోధక శక్తిని పెంచుతుందని నిపుణులు అంటున్నారు.



హడావుడి ఉండదు

హడావుడి లేకుండా కమ్మని టీ తాగడమే కాకుండా కాసేపు కూర్చొని మాట్లాడుకునే అవకాశాలు చిన్న టీ కొట్లలో దొరకదు. దీనికి తోడు పెద్ద హోటళ్లతో పోలిస్తే తక్కువ ధరకే టీకేఫ్‌ల్లో చాయ్ దొరుకుతోంది.

– బాలమురళీకృష్ణ, ప్రైవేటు ఉద్యోగి



అనంతపురంలోని టీ స్టాల్ వద్ద టీ తాగుతున్న నగరవాసులు

రక్తశుద్ధి, జీర్ణవ్యవస్థ మెరుగు



గ్రీన్, లెమన్, అల్లం, రాగిమాల్ట్, బ్లాక్ టీల వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయి. వీటిలో 'యాంటీ ఆక్సిడెంట్స్' ఉంటాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. శరీరంలోని వ్యర్థాలను తొలగిస్తాయి. లెమన్ టీ వల్ల రక్తశుద్ధి బాగా జరుగుతుంది. విటమిన్–సి అధికంగా ఉంటుంది. అల్లం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. రాగిమాల్ట్‌లో పీచు పదార్థం ఎక్కువగా ఉండడం వల్ల మలబద్ధకం నివారిస్తుంది. ఎముకల పటుత్వం పెరుగుతుంది. ప్రధానంగా స్థూలకాయులకు, డయాబెటిస్‌తో బాధపడుతున్న వారికి ఇది ఎంతో మంచిది.

– డాక్టర్ భీమసేన్ ఆచార్,
ఫిజీషియన్, సర్వజనాస్పత్రి, అనంతపురం



వైఫై ఉపయోగించుకుంటున్నా

కేఫ్‌లో కూర్చుని టీ తాగి వైఫై ఉపయోగించుకుంటున్నాం. కొత్త పరిచయాలు, సబ్జెక్ట్‌కు సంబంధించిన విషయాలను ఎప్పటికప్పుడు పంచుకుంటున్నాం.

– అఫ్జల్, డిగ్రీ సెకండియర్ విద్యార్థి, అనంతపురం



కాసేపు సరదాగా...

నగరంలో ఎక్కడ కలవాలన్నా ఇబ్బందిగా ఉంటోంది. టీ స్టాల్స్‌లో నిలబడేందుకు కూడా అవకాశం ఉండదు. అదే కేఫ్‌లో అయితే కాసేపు ప్రశాంతంగా కూర్చొని సరదాగా మాట్లాడుకోవచ్చు.

– అనిల్ విద్యార్థి, ఎస్‌వీ డిగ్రీ కళాశాల, అనంతపురం

రోడ్డెక్కిన గోపాలమిత్రలు

- 67 మందిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్
- ఆత్మహత్యాయత్నం చేసిన నరసింహులును బతికించాలి
- పశుశాఖ, డీఎల్‌డీఏ కార్యాలయం ఎదుట బైఠాయింపు



పశుశాఖ, డీఎల్‌డీఏ కార్యాలయం ఎదుట రోడ్డుపై ధర్నా చేస్తున్న గోపాలమిత్రలు

అనంతపురం అగ్రికల్చర్: తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోవాలని, ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతున్న నరసింహులుకు మెరుగైన వైద్యం చేయించాలని, డీఎల్‌డీఏ ఈవో తిరుపాలరెడ్డిపై చర్యలు తీసుకోవాలనే ప్రధాన డిమాండ్‌తో స్థానిక పశుసంవర్ధకశాఖ జేడీ కార్యాలయం, డీఎల్‌డీఏ కార్యాలయం ఎదుట ప్రధాన రహదారిపై గోపాలమిత్రలు శనివారం ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా గోపాలమిత్ర అసోసియేషన్ నాయకులు వెంకటేశ్, కిష్టప్ప, పెద్దన్న, శివారెడ్డి, రామాంజనేయులు, రాజబాబు, ఓబులేసు, గురివిరెడ్డి తదితరులు మాట్లాడారు. న్యాయం జరిగేదాకా ఆందోళన వీడేది లేదని హెచ్చరించారు. తమ డిమాండ్ల సాధనకు సమ్మె చేసినందున ఉద్యోగం నుంచి తొలగించడంతో చాలా మంది ఉపాధి లేక రోడ్డున పడ్డారన్నారు. తొలగించిన వారి స్థానంలో ఏకపక్షంగా కొత్తవారిని నియమించడం దారుణమన్నారు. ఈ వ్యవహారంపై గతంలో త్రిసభ్య కమిటీ చేసిన విచారణ నివేదిక బహిర్గం కాకుండా కొత్తవారిని నియమించడంపై మండిపడ్డారు. నరసింహులు లాంటి గోపాలమిత్రలు మరికొందరు ఉపాధి లేక, కుటుంబాన్ని పోషించుకోలేక బలన్మరణాలకు పాల్పడే ప్రమాదం ఉందని ఆదోళన వ్యక్తం చేశారు.న్యాయం జరిగేంత వరకు ఆందోళన కొనసాగిస్తామని నాయకులు హెచ్చరించారు.

మరోసారి ఆందోళన బాట..

ఇటీవల చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో గోపాలమిత్రలు మరోసారి ఆందోళన బాట పట్టారు. గతేడాది అకారణంగా తొలగించిన 67 మంది గోపాలమిత్రలను విధుల్లోకి తీసుకోవాలని, అందుకు కారకులను డీఎల్‌డీఏ ఈఓ తిరుపాల్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఉద్యమానికి సిద్ధమయ్యారు. తొలగించిన గోపాలమిత్రలకు తోడుగా పనిచేస్తున్న వారు మద్దతు పలికి మూకుమ్మడిగా విధులు బహిష్కరించి సమ్మెలోకి వెళ్తామని హెచ్చరికలు జారీ చేశారు. దీంతో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ (డీఎల్‌డీఏ) చైర్మన్ అల్లు రాధాకృష్ణయ్య, ఈఓ డాక్టర్ ఎస్.తిరుపాలరెడ్డి ముగింటకు సమస్య వచ్చి పడింది. ఈనెల 10న తలుపుల మండలానికి చెందిన తొలగించిన 11 మంది గోపాలమిత్రలు పురుగు మందు డబ్బాలతో ఆందోళన చేశారు. నరసింహులు అనే గోపాలమిత్ర శుక్రవారం ఆత్మహత్యానికి పాల్పడి, స్థానిక ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతుండడంతో అటు గోపాలమిత్రలు, ఇటు డీఎల్‌డీఏ అధికారుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో శనివారం గోపాలమిత్రలు ఆందోళనకు దిగారు.

ఐఏబీ సమావేశం 26కు వాయిదా

అనంతపురం సెంట్రల్: సాగునీటి సలహా మండలి సమావేశం ఈనెల 26కు వాయిదా వేస్తున్నట్లు హెచ్చెల్సీ ఎస్‌ఈ శేషగిరిరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. తొలుత ఈనెల 22 నిర్వహించాలని నిర్ణయించారు. అయితే ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు ఆదేశాల మేరకు 26కు వాయిదా వేస్తున్నట్లు ఎస్‌ఈ వివరించారు.

పలు మండలాల్లో మోస్తరు వర్షం



కనగానపల్లి మండలం వేపకుంటలో పారుతున్న వర్షపునీరు

అనంతపురం అగ్రికల్చర్: జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లో శనివారం సాయంత్రం తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసింది. కంబదూరు, గుమ్మగట్ట, ఉరవకొండ, వజ్రకరూరు, అనంతపురం, గుత్తి, గార్లదిన్నె, పామిడి, గుంతకల్లు, కళ్యాణదుర్గం, కనగానపల్లి, రామగిరి, రాప్తాడు, మడకశిర, బుక్కరాయసముద్రం, కొత్తచెరువు, గాండ్లపెంట, కదిరితో పాటు 25 నుంచి 30 మండలాల్లో వర్షపాతం నమోదైనట్లు వ్యవసాయశాఖ వర్గాలు తెలిపాయి. కొన్ని మండలాల్లో ప్రత్యామ్నాయ పంటల సాగు చేయడానికి వీలుగా పదును వర్షం పడినట్లు తెలిపారు. వేసిన పంటలు, సాగు చేసే వాటికి ఉపకరిస్తాయన్నారు.

ఖాళీ బోరుబావులు మూసివేయండి

- అధికారులను ఆదేశించిన జేసీ టి.కె.రమామణి

అనంతపురం అర్బన్: జిల్లావ్యాప్తంగా నిరుపయోగంగా ఉన్న బోరుబావులను వెంటనే మూసివేయాలని జాయింట్ కలెక్టర్ టి.కె.రమామణి మండల స్థాయి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ నుంచి ఆమె మండలాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ తనకు అందిన నివేదిక ప్రకారం జిల్లావ్యాప్తంగా 2,15,441 బోరుబావులు ఉన్నాయన్నారు. ఇందులో 49,681 బోరుబావులు నిరుపయోగంగా ఉన్నాయన్నారు. ఇవి ఏఏ గ్రామాల్లో ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించి నాలుగు రోజుల్లోగా మూసివేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శి, వీఆర్‌ఓ, వీఆర్‌ఏలు గ్రామాలవారీగా సర్వే చేసి వివరాలను అధికారులను అందించాలని ఆదేశించారు. ఓఎన్‌జీసీ వారు తవ్వి వదిలేసి గుంతలనూ గుర్తించి పూడ్చివేయించాలన్నారు. ఉపయోగంలోని బోరుబావులను జియోట్యాగింగ్ చేయాలన్నారు. భూగర్భ జలాలవృద్ధి కోసం తవ్విన గుంతలను పూడ్చవద్దని చెప్పారు. బోరు వేసేందుకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలనే విషయాన్ని ప్రజలు, రైతులకు సూచించాలని తెలిపారు.

వ్యవసాయశాఖలో పదోన్నతులు

అనంతపురం అగ్రికల్చర్: వ్యవసాయశాఖ మినిస్టీరియల్ విభాగంలో పని చేస్తున్న ఉద్యోగులకు పదోన్నతులు లభించాయి. స్థానిక భూసంరక్షణ విభాగంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న డీహెచ్ మోహన్ వ్యవసాయశాఖ జేడీ కార్యాలయ పరిపాలనాధికారి (అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్)గా పదోన్నతి రావడంతో రెండు రోజుల కిందటే బాధ్యతలు చేపట్టారు. శనివారం మరో ఇద్దరికి పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీఅయ్యాయి. జేడీఏ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ఎస్.బాలాజీనాయక్‌కు సూపరింటెండెంట్‌గా పదోన్నతి కల్పించి వైఎస్సార్‌జిల్లా డీడీఏ (ఎఫ్‌టీసీ) కార్యాలయానికి బదిలీ చేశారు. అలాగే హిందూపురం ఏడీఏ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ ఎస్.అబ్దుల్‌సలీంకు సూపరింటెండెంట్‌గా ఉద్యోగోన్నతి కల్పించి, స్థానిక భూసంరక్షణ విభాగానికి బదిలీ చేశారు.

నెలాఖరులోపు 'సంకల్పంతో సిద్ధి'

ఏఆర్ఎస్, ఏరువాక, కేవీకే శాస్త్రవేత్తలు వెల్లడి



సమావేశంలో పాల్గొన్న శాస్త్రవేత్తలు రవీంద్రనాథరెడ్డి, జాన్‌సుధీర్, లక్ష్మిరెడ్డి, సంపత్‌కుమార్

అనంతపురం అగ్రికల్చర్: ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు బుక్కరాయసముద్రం మండలం రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే)లో ఈనెలాఖరులోగా 'సంకల్పంతో సిద్ధి' పేరుతో పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా శాస్త్రవేత్తలు ప్రకటించారు. శనివారం స్థానిక డీసీఎంఎస్ ప్రాంగణంలో ఉన్న వ్యవసాయ పరిశోధనా కేంద్రం కార్యాలయంలో రేకులకుంట వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.రవీంద్రనాథరెడ్డి, ఏరువాక కేంద్రం (డాట్ సెంటర్) కోఆర్డినేటర్ డాక్టర్ డి.సంపత్‌కుమార్, రెడ్డిపల్లి, కళ్యాణదుర్గం కేవీకే కోఆర్డినేటర్లు డాక్టర్ పి.లక్ష్మిరెడ్డి, డాక్టర్ ఎం.జాన్‌సుధీర్, సేద్యపు విభాగపు శాస్త్రవేత్త వై.పవన్‌కుమార్‌రెడ్డి తదితరులు సమావేశమై ఈ అంశంపై చర్చించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ క్విట్ ఇండియా స్ఫూర్తితో 2022 సంవత్సరం నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై సంకల్పంతో సిద్ధి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 19 నుంచి 31వ తేదీలోపు దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నందున రెడ్డిపల్లిలో ఏర్పాటుకు చర్యలు చేపట్టామన్నారు.

ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ ప్రారంభం



బయోమెట్రిక్ పద్ధతిలో రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలు అందజేస్తున్న రూరల్ ఏవో జె.వాసుప్రకాష్

అనంతపురం అగ్రికల్చర్: బయోమెట్రిక్ పద్ధతిలో పలు మండలాల్లో ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ శనివారం ప్రారంభమైంది. సరఫరా మందకొడిగా ఉండటంతో 15 నుంచి 20 మండలాల్లో తొలిరోజు పంపిణీ జరిగినట్లు వ్యవసాయశాఖ వర్గాలు తెలిపాయి. ఆదివారం సెలవు కావడంతో సోమవారం నుంచి 63 మండల కేంద్రాల్లోనూ పంపిణీ కొనసాగుతుందన్నారు. కంది, ఉలవ, అలసంద, పెసర, మేత జొన్న, కొర్ర, గోరుచిక్కుడు విత్తనాలు ఉచితంగా పంపిణీ చేస్తుండగా, కిలో రూ.50 కన్నా తక్కువగా ఉండే జొన్న, సజ్జలు కూడా ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు. హైబ్రిడ్ రకాలకు చెందిన జొన్న, మొక్కజొన్న, సజ్జ, పొద్దుతిరుగుడు విత్తనాలు రాయితీతో ఇస్తున్నారు. జిల్లాకు 1.15 లక్షల క్వింటాళ్ల ప్రత్యామ్నాయ విత్తనాలు కేటాయించగా అందులో అత్యధికంగా 50 వేల క్వింటాళ్ల ఉలవలు కేటాయించారు. తొలిరోజు విత్తన సరఫరా 35 మండలాల్లో నిల్వ ఉండగా శనివారం సాయంత్రానికి అన్ని మండలాలకు అంతోఇంతో విత్తనం చేరినట్లు సమాచారం.మరోవైపు ప్రత్యామ్నాయ పంటల సాగు చేసుకునేందుకు విత్తనాల కోసం రైతులు ఎగబడుతున్నారు. ఉచితం కావడంతో మరింత రద్దీగా ఉన్నట్లు చెప్తున్నారు. జిల్లాకు 6,983 క్వింటాళ్లు చేరినట్లు తెలిపారు. అనంతపురం రూరల్ మండలానికి సంబంధించిన పంపిణీ కార్యక్రమం స్థానిక డీసీఎంఎస్ కార్యాలయంలో శనివారం ప్రారంభించారు. తొలిరోజే రైతులు పోటెత్తడంతో అధికారులు ఖంగుతిన్నారు. దీంతో సోమవారం నుంచి పంపిణీ సజావుగా నిర్వహించడానికి చర్యలు తీసుకుంటామని రూరల్ ఏవో జె.వాసుప్రకాష్ తెలిపారు.

శాస్త్రీయ సంగీతంపై మక్కువ అభినందనీయం

కళాతపస్వి విశ్వనాథ్



మాట్లాడుతున్న కళాతపస్వి కె.విశ్వనాథ్

అనంతపురం కల్చరల్: భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన శాస్త్రీయ సంగీతం, నృత్యం నేర్పించడంలో తల్లిదండ్రులు చూపుతున్న చొరవ అభినందనీయమని విఖ్యాత సినీ దర్శకుడు కళాతపస్వి కె.విశ్వనాథ్ పేర్కొన్నారు. సంగీత కళానిధి సంధ్యావందనం శ్రీనివాసరావు శత జయంతి ఉత్సవాల సందర్భంగా స్థానిక త్యాగరాజ సంగీత సభలో జరిగిన కార్యక్రమానికి కె.విశ్వనాథ్ ఆత్మీయ అతిథిగా విచ్చేసి చిన్నారులను ఆశీర్వదించారు. ఈనెల 13న నిర్వహించిన శంకరాభరణం చిత్ర గీతాల పోటీల విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. శనివారం రాత్రి త్యాగరాజ సంగీత సభ వ్యవస్థాపకులు జ్ఞానేశ్వరరావు ఉత్తార్కర్ నేతృత్వంలో సాగిన కార్యక్రమంలో విశ్వనాథ్ చేతుల మీదుగా శ్రీదేవి, మంజుల, కృతి తదితరులు బహుమతులు అందుకున్నారు. బుక్కరాయ సముద్రం అమ్మనాన్న సొసైటీ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన పాటల పోటీల విజేతలకు జ్ఞాపికలు అందించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్, సీపీ ఏజీ వేణుగోపాలరెడ్డి, దాసరి హరిశ్చంద్రరామ తదితరులు శాస్త్రీయ నృత్యానికి సంగీత సభ చేస్తున్న కృషిని కొనియాడారు. ముఖ్యంగా సంగీత కళానిధి శ్రీనివాసరావు సంగీత విధ్వత్తు గురించి జనప్రియ కవి ఏలూరు ఎంగన్న ప్రసంగించారు.

Real Estate

PLOT FOR SALE

■ అనంతపురం–బళ్లారి హైవేకి ERA ఇంటర్నేషనల్ స్కూల్ ప్రక్కన కల Venture నందు Plots Sale కి కలవు. సంప్ర॥ అనిల్‌కుమార్, 9866190886. [A-3301]

■ అనంతపురం నుండి కదిరి రోడ్డుకు ఇటుకలపల్లి, అనంతలక్ష్మి కాలేజ్ ప్రక్కన డెవలప్‌మెంట్స్‌తో కూడిన ప్రస్తుతం ఇల్లు కట్టుకొనుటకు అనువైన ప్లాట్లు కలవు. ప్లాటు చూడటానికి కారు సౌకర్యం కలదు. సంప్ర॥ 7013353063, 7666955575. [A-3313]

SHOP FOR SALE

■ ATP, కమలానగర్, డా॥ బాలరామిరెడ్డి స్కిన్ క్లినిక్ ఎదురుగా, SRS కాంప్లెక్స్ నందు 1st ఫ్లోర్‌లో 3 షాపుల అమ్మకానికి కలవు. ఆసక్తిగల వారు సంప్ర: 9494751558, 8099980856. [A-597587]

LEASE / RENT

■ ATP, హౌసింగ్ బోర్డ్ – వెంకటేశ్వర నగర్, 2వ లైన్ విశాలమైన తూర్పు ఫేస్ 2 BHK, కారు పార్కింగ్ సౌకర్యంతో నివాసానికి / ఆఫీస్‌కు Lease / Rent కు కలదు. సెల్ : 9849463347. [A-597608]

HOUSE FOR SALE

■ ATP, ఆదర్శనగర్‌లో 5 సెంట్ల స్థలంలో 2 పోర్షన్లు కల్గిన ఇల్లు అమ్మబడును. బ్యాంకు లోన్ సౌకర్యం కూడా కలదు. డైరెక్ట్‌గా సంప్రదించండి (నో బ్రోకర్స్) 9985958360. [A-597604]

బ్రిక్స్ ఫ్యాక్టరీ అమ్మబడును

■ రాప్తాడు మండలం, రామనేపల్లి దగ్గర, నేషనల్ హైవేకి దగ్గరలో 2.5 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న లైట్ వెయిట్ (ప్లైయాష్) బ్రిక్స్ ఫ్యాక్టరీ, స్థలం + మిషనరీతో సహా అమ్మకంనకు కలదు. వివరాలకు సంప్ర॥ 9052656667. [A-3312]

అమ్మకమునకు కలదు

■ కదిరి టౌన్ రైల్వే స్టేషన్‌కు సమీపంలో ఎకరా 15 సెంట్లు ఖాళీ జాగా ప్రస్తుతము 10 వేలు బాడుగ వచ్చుచున్నది. షెడ్‌తో సహా అమ్మకమునకు కలదు. సంప్ర॥ 9440017327. [A-8477]

R/E WATNED

■ **WANTED 10 to 100 Acres of Lands** Contact: Phone 07708215904 / 08667645151. [IA-6651]



Education

నృత్య శిక్షణ

■ భరతనాట్యం – కూచిపూడి శిక్షణ 4 సం॥ నుండి 40 స॥ వారి వరకు బ్రాంచ్‌లు రాంనగర్, సాయినగర్, పాతవూరు, జీసస్‌నగర్. సెల్ : 7032570886. [A-3295]

CA – CPT IPCC
Fail అయిన విద్యార్థులకు
STUDY HOURS (8 AM to 8 PM)
Daily Tests & కోచింగ్ 21-8-2017 ప్రారంభము.
సాయిస్నేహ 'CA' అకాడమీ
రాజు రోడ్డు, అనంతపురం. 9849854875

ఫ్రీ కంప్యూటర్ ట్రైనింగ్

■ M.R. కంప్యూటర్స్, అనంతపురం నందు ఉచితంగా కంప్యూటర్ కోర్సులకు శిక్షణ ఇవ్వబడును. అడ్మిషన్లకై సంప్రదించండి : 9550064270, 9908407400. [A-3314]

COMPUTER COURSES

■ M.S.Office, DTP, Tally. PGDCA, Auto Cad, C,C++Java,Oracle, •net & Web Designing, Sai Instittutte, 14/402, Kamalanagar, ATP, 9885738299. [A-3321]

అనోఖా స్పోకెన్ ఇంగ్లీష్ A/C

■ ఇంగ్లీష్ రాకపోతే ఫీజు వాపస్. మా వద్ద ఇంగ్లీషు నేర్చుకుంటే బ్యాంక్ & అన్ని పోటీ పరీక్షల్లో మీరే నెంబర్: 1, సంప్ర : టవర్‌క్లాక్ దగ్గర, శ్రీరామ్ చిట్స్ ఎదురుగా, ATP. 9618220290, 8328557662. [A-597606]

ACE SPOKEN ENGLISH

■ మీ ఇంట్లో ఉంటూ ప్రతి రోజూ 1 గం॥ ఫోన్ ద్వారా ఇంగ్లీష్ నేర్చుకోవాలనుకుంటున్నారా? (5 am to 11 pm), మీ ఇంట్లోనే హోమ్‌ట్యూషన్ లేదా ఇన్‌స్టిట్యూట్‌లో ట్రైనింగ్ కొరకు 9440741997 (Since:2006) [A-597603]

మహాలక్ష్మి ITI

■ ఎలక్ట్రీషియన్, ప్లంబర్, డీజల్ మెకానిక్ కోర్సులకు, అడ్మిషన్లు జరుగుచున్నవి. మహాలక్ష్మి ITI, వేణుగోపాల్ నగర్, నారాయణ కాలేజ్ దగ్గర, ATP. 9989376326, 9177735074. [A-3265]

EDUCATION

■ శ్రీ సర్వోదయ ITI అనంతపూర్‌లో SC, ST, BC మైనార్టీలకు సివిల్, ఫిట్టర్ కోర్సులు ఉచితం, ఇతరులకు ఫీజ్, పాస్ అయిన వెంటనే ఉద్యోగావకాశం. ఫోన్: 9440202888 [NA-7187]

Services

బైబిల్ సందేశం

■ .... మీరు తండ్రిని నా (యేసుక్రీస్తు) పేరిట ఏమి అడిగిననూ ఆయన మీకు అనుగ్రహించునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. యోహాను 16:23. బైబిల్ బ్రదర్ జాన్‌బాబు, 9912289290. [A-597605]

మొలలు & ఆస్తమా, అలర్జి

■ ఫిషర్, పిస్టలా, నూతి (ఆపరేషన్ లేకుండా తక్కువ ఖర్చుతో) దీర్ఘకాల అస్తమా, అలర్జీ శాశ్వత నివారణ. Dr. P.Md. షఫీవుల్లా, B.Sc., B.E.M.S., లిమ్రా క్లీనిక్, పోలీస్ కాంప్లెక్స్ దగ్గర, ATP. 9063061786. [A-597599]

WANTED DEALERS

■ LUMO GLOBAL BEVERAGES కంపెనీ యొక్క మినరల్ వాటర్ బాటిల్స్ కొరకు జిల్లాలోని అన్ని మండలాలకు డీలర్స్ & సేల్స్ ఎగ్జిక్యూ టివ్స్ కావలెను.సంప్ర: 8121162646/86 [C-617211]

COMPUTERS



GOLD FINANCE

■ **Gold Netic-** బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 79933 17340 [B-6190]

SERVICES

■ అనంతపూర్, కడప, కర్నూల్ జిల్లాలో ఉన్న LIC మైక్రోఇన్సూరెన్స్‌లో, ఏజెంట్స్ & సబ్ ఏజెంట్స్‌గా మోసపోయిన ప్రజలు అందరూ... ప్లీజ్ కాంటాక్ట్ ✆ 9949008425, 9848510647. K.P. రంగారావు [O-595266]


కుట్టు మిషన్లు అమ్మబడును

■ కదిరి కుమ్మరవాండ్లపల్లి ఇండస్ట్రీయల్ ఎస్టేట్‌లోని మైత్రి డిజైన్స్‌లో కట్టుమిషన్లు, ఒక బాల్‌టాక్ మిషన్, ఎడ్జ్‌కట్టర్, 2 ఓవర్‌లాక్ మిషన్లు, 2 డబుల్ నీడిల్, ఒక బటన్ ఒక ఖాజా మిషన్లు, 13 సింగిల్ నీడిల్ జిక్కి, 5 సింగిల్ నీడిల్ బ్రదర్ అమ్మకమునకు కలవు. సంప్ర॥ 9440017327 [A-8478]

పిండిమిషన్లు అమ్మబడును

■ మా వద్ద గుజరాత్ పిండిమిషన్లు మెగా, చౌదరి, లినోవా, సబ్‌కో కంపెనీలకు సంబంధించిన పిండిమిషన్లు & 14'', 16'', 18'' రాళ్ళు లభించును. శ్రీ అన్నపూర్ణ ఏజెన్సీస్, Opp. పాత క్రిష్ణ టాకీస్, అనంతపురం. సెల్: 9849725822. [A-3297]

AYURVEDIC



అమూల్య కేరళ ఆయుర్వేదం

■ స్పైనల్ కేర్ స్పెషలిస్ట్ Dr. B.M. జేకబ్, BAMS (కేరళ) గారు ప్రతి నెల రెండవ ఆదివారం అమూల్య కేరళ ఆయుర్వేదం, అనంతపురం నందు విచ్చేస్తున్నారు. అపాయింట్‌మెంట్ కొరకు 08554-221110, 9440785957. [A-3011]

BUSINESS OFFER




■ https://www.sundaykart.com/Franchise start Franchisee in your area with zero fee & minimum investment. Ph: 8885690333, 8885769333 [G-609583]

■ నెలకు అధిక ఆదాయం. ప్లాస్టిక్ పరిశ్రమ – ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి – 91339 44326 & 91339 39826. [R-170]

■ తక్కువ పెట్టుబడితో ట్యూబ్ లైట్ చౌక్ తయారు చేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియ ల్ మేమే ఇస్తాము. తయారీ సరుకు మేమే కొంటాము. 8978517836, 040–40021822. [H-618886]

■ **Learn & Earn in Commodity,** Stocks, Forex Trading with low brokerage charges. Free Online technical analysis training. Ph: 97038 88872. www.mydemat.com [V- 360]

RHEUMATOLOGY



■ డా.పి.దామోదరం,MD,DM(NIMS)రుమటాలిజిస్ట్–కీళ్ళవాతం నిపుణులు,శుభోదయ రుమటాలజి సెంటర్,Opp. SBH Bank,జయనగర్, తిరుపతి, 9391344644, 9704582045. [T-5599]

Wanted

WANTED

■ **CAN** పెట్రోలియమ్స్, రామ్‌నగర్, **ATP** నందు పనిచేయుటకు క్యాషియర్స్, పంప్ బాయ్స్ (లేడీస్ & జెంట్స్) కావలెను. సంప్ర॥ 9490695786, 9154578678. [A-597601]

■ అనంతపురం పట్టణం టిఫెన్ సెంటర్ నందు పనిచేయుటకు వంటవారు కావలెను. సంప్రదించండి సెల్ : 9441143515, 8309744625 [A-8458]

■ **Wanted Higher Social Teacher** Fluency in English must ready to Work in Rural. F&A. 15K. Contact: 9705386392 [A-8469]

■ ఉద్యోగాలు: **Maximize** సంస్థలో పర్మినెంట్‌గా జాబ్ చేయుటకు 28 సం॥లోపు యువకులు కావలెను. Q: 10th, / Inter, P/F. ట్రైనింగ్‌లో 5–8 వేలు తర్వాత 18 వేలు సంపాదించే అవకాశం. నోఫీజు, ఫ్రీ రూం. 8618518860. [A-8424]

■ **SSN** డిఫెన్స్ అకాడమి & **SSN** ఇంజనీరింగ్ ప్రాజెక్ట్ వర్క్ చేయుటకు MBA / B.Tech M/F కావలెను. అనంతపురం లోకల్ వారికి ప్రాధాన్యత. సంప్ర॥ ✆ 70361 51185, 99515 88535 [O-595437]

■ తిరుపతిలోని Fitness Instituteలోయోగాట్రైనర్‌గాపనిచేయుటకుఅర్హత,అనుభవంకల్గినలేడియోగా ట్రైనర్ కావలెను.వ:18–40సం. భోజనం, వసతి కల్పించబడును.స్త్రీలకుమాత్రమే.9515686264. [T-2678]

■ ప్రముఖ స్వచ్ఛంద సమస్త నందు పనిచేయుటకు మీ మీ సొంత నియోజకవర్గాలలో కో–ఆర్డినేటర్స్ కావలెను. జిల్లా ఇన్‌చార్జ్ కావలెను. NGOలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. 9491603480 [G-617351]

■ నెలకి 20 వేల జీతంతో బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్‌గా జిల్లాల వారీగా చేయగోరు వారు వివరములకు సంప్ర॥ ఫోన్:7396713998 [HA-693929]

■ Hyd 5స్టార్ హోటల్స్‌లో 20మంది క్యాటరింగ్ బాయ్స్ కావలెను. జీ: 10వేలు, రూం+మీల్స్ బస్‌పాస్ ఫ్రీ.Age:18-25,సంప్ర:6-279, సాయి క్రిష్ణా గ్రూప్. J.Hills, Hyd. 7780115222. [H-595546]

■ హైదరాబాద్‌లోని ప్రేరణ ఓల్డేజ్‌హోం నందు నర్సులు,అయాలు,అటెండర్లు కావలెను.వయస్సు: 20–45 సం॥, వసతి+ భోజనం + నెలకు 9 వేల పైన. 9848432559/7658930880 [H-693261]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని,వంటపని, వృద్ధులసేవ, పిల్లల పోషణ చేయుటకు స్త్రీలు, హౌస్‌కీపింగ్, (M/F) కావలెను.సంప్ర.9032688849/040–66207272 [H-693227]

■ శ్రీ ఫ్యాషన్స్ నందు పనిచేయుటకు సేల్స్ బాయ్స్ కావలెను. జీతం : 6,000/-. సంప్ర : శ్రీ ఫ్యాషన్స్, 14–176, కమలానగర్, అనంతపురము. సెల్ : 7993874626. [A-3308]

■ **Wanted Experienced Primary** School Co-ordinator, Qualified Biology Teacher and Pre-Primary Mother Teachers Immediately. Contact : Yasoda Concept School, Dharmavaram. Cell: 9391218899, 8328193827. [A-3322]

■ అనంతపురం నందు జాబ్ చేయుటకు టెలికాలర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, టీచింగ్ ఫ్యాకల్టీ, కంప్యూటర్ ఆపరేటర్స్, ANM, GNM, వార్డెన్స్, ట్యూటర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, రిసెప్షనిస్ట్స్, Tally అకౌంటెంట్స్ అర్జెంటుగా కావలెను & చదువు లేనివారికి హౌస్ కీపింగ్, ఆయాలు, ఆఫీస్ బాయ్స్ కావలెను. సెల్: 8297269022, 8297196353. [A-8476]

■ నెల్లూరు ప్రకాశ్ నగర్‌లో పనిచేయుటకు 35సం॥ల లోపు వయస్సు గల బ్రాహ్మణ, ఆర్యవైశ్య వంట మనిషి కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. తమ కుటుంబం ఉండుటకు వసతి కలదు. బ్రాహ్మణ, ఆర్యవైశ్యులు మాత్రమే. 99495 56556. [NA-102]

■ అనంతపురం పట్టణంలో 3 స్టార్ హోటల్ యందు పనిచేయుటకు సెక్యూరిటి గార్డ్స్, సూపర్ వైజర్స్, ఎక్స్–సర్వీస్‌మెన్, రూమ్ బాయ్స్, హౌస్ కీపింగ్ బాయ్స్ & గర్ల్స్, వంట మనుషులు, పనిమనుషులు స్త్రీ/పు, సప్లయర్స్, ఎలక్ట్రీషియన్స్, ప్లంబర్స్, పెయింటర్స్, కార్పెంటర్స్ & లేబర్స్, హాస్పిటల్స్ నందు వార్డు బాయ్స్ & గర్ల్స్, ఆయాలు, అర్జెంటుగా కావలెను. సెల్: 9550437944. [A-8457]

■ **URGENTLY WANTED TEACHERS:** To Teach Social, Physics for 6 to 10th And Social, Science subs for 1to 5th E.M. Classes and Also computer Teacher. 50KM Travelling up & down T.A. with salary. Here staying Free Food& Accommodation. Immediately. Contact: VIGNAN E.M. HIGH. SCHOOL, SOMANDEPALLI, Near Penukonda, Anantapuram (Dist) Cell: 9440416950, 9492625602. [A-3316]

■ తిరుపతిలోని ప్రముఖ వ్యాపార సంస్థ యందు Jobs కలవు. అకౌంటెంట్ (B.Com/M.Com with Tally).రిసెప్షనిస్ట్(Degree). మిషన్ ఆపరేటర్ (డిప్లొమా /ITI with Electrical/Electronics). ఆఫీస్ బాయ్ (8th to Inter) ఆసక్తిగల వారు మీ పూర్తి Bio-Data ను ఫోన్ నెంబరు తప్పనిసరిగా వ్రాసి Post Box No.126, S.V.University Post Office , Tirupati Address నకు పంపగలరు. [T-61]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

రైల్వేస్టేషన్‌లో స్వచ్ఛభారత్

అనంతపురం న్యూసిటీ: అనంతపురం రైల్వేస్టేషన్‌లో శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా డిప్యూటీ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ నాగరాజు రావు స్టేషన్‌లో ఉద్యోగులతో కలసి ఆయన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఫ్లాట్‌ఫాం, స్టేషన్‌లను నీటితో శుభ్రం చేశారు. చీఫ్ పర్సనల్ ఆఫీసర్ నాగరాజురావు ప్రయాణీకులతో స్వచ్ఛభారత్‌పై పలు సూచనలు, సలహాలనందజేశారు. కార్యక్రమంలో డివిజనల్ పర్సనల్ ఆఫీసర్ లక్ష్మణరావు, స్టేషన్ మేనేజర్ తిప్పా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అండర్-16 మ్యాచ్‌కు వర్షంతో అంతరాయం

అనంతపురం సప్తగిరి సర్కిల్: ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా నరసరావుపేటలో శనివారం నుంచి ప్రారంభం కానున్న అండర్–16 క్రికెట్ పోటీలకు వర్షం వల్ల అంతరాయం ఏర్పడింది. ఈ పోటీల్లో అనంతపురం, శ్రీకాకుళం జట్లు తలపడ్డాయి. అనంత జట్టు మొదట టాస్ గెలిచి మొదట ఫీల్డింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన శ్రీకాకుళం జట్టు మొదట ఇన్నింగ్స్‌లో 40 పరుగులు చేసి 4 వికెట్లు కోల్పోయింది. అనంత జట్టు బౌలర్లు గణేష్‌రెడ్డి 2, మీరజ్ 1, కామిల్ 1 వికెట్ సాధించారు. అనంతరం వర్షంతో ఆటకు ఆటంకం ఏర్పడింది.

అక్రమ బదిలీలు నిలిపివేయాలి

అనంతపురం న్యూసిటీ: వివిధ డిపోల్లో అధికారులు చేపడుతున్న అక్రమ బదిలీలను నిలిపివేయాలని ఎన్‌ఎంయూ రీజినల్ కార్యదర్శి భాస్కర్ నాయుడు, ఆర్‌ఎం చిట్టిబాబును కోరారు. ఈ మేరకు శనివారం ఆర్‌ఎంకు ఆయన వినతిపత్రం అందజేశారు. రీజియన్‌లో ఉన్నఫలంగా సర్వీసులు తగ్గించి కార్మికులు అదనంగా ఉన్నారనడం సరికాదన్నారు. వారిని జూనియర్ మోస్ట్‌లుగా చూపించి అక్రమంగా బదిలీ చేయడమేంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా బదిలీ చేసిన కార్మికులను తిరిగి వారి మాతృ డిపోలకు పంపాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారుల తీరు మారకపోతే సమ్మె నోటీసులు రెన్యూవల్ చేస్తామన్నారు. ఆర్‌ఎంను కలసిన వారిలో ఎన్‌ఎంయూ నేత వాసుదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఆర్‌ఐటీ కళాశాల విద్యార్థిని అదృశ్యం


అదృశ్యమైన పుష్పలత

అనంతపురం సెంట్రల్: నగర శివారులోని సీఆర్‌ఐటీ కళాశాలలో ఎంబీఏ మొదటి సంవత్సరం చదువుతున్న పుష్పలత కనిపించకుండా పోయారు. అనంతపురం రూరల్ పోలీసుల తెలిపిన మేరకు.. ఆత్మకూరు మండలం వడ్డుపల్లి గ్రామానికి చెందిన వీరాంజనేయులు భార్య పుష్పలత సీఆర్‌ఐటీ కళాశాలలో ఎంబీఏ చదువుతోంది. ఈ నెల 17నుంచి ఆమె కనిపించకుండా పోయారు. దీనిపై శనివారం రూరల్ పోలీసులకు వీరాంజనేయులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కృష్ణమోహన్ తెలిపారు.

‘ఏపీటీపీ’ సేవలు అభినందనీయం


పి.రత్నాకర్‌ను అభినందిస్తున్న వైఎస్సార్ విద్యార్థి విభాగం నాయకులు

ఎస్కేయూ: అమెరికన్ ప్రోగ్రెసీవ్ తెలుగు అసోసియేషన్(ఏపీటీపీ) సేవలు ప్రశంసనీయమని వైఎస్సార్ విద్యార్థి విభాగం నాయకులు పేర్కొన్నారు. ఇంజినీరింగ్, ఫార్మసీ పూర్తి చేసిన తెలుగు రాష్ట్రాల విద్యార్థులకు చేయూత నిందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతోందన్నారు. అమెరికన్ ప్రోగ్రెసీవ్ తెలుగు అసోసియేషన్ ప్రతినిధి పి.రత్నాకర్‌ను వైఎస్సార్ విద్యార్థి విభాగం నాయకులు శనివారం అభినందించారు. ఎస్కేయూలోని పూలే భవనంలో ఇంజినీరింగ్, ఫార్మసీ విద్యార్థులకు ఏపీటీపీ ఆధ్వర్యంలో కెరీర్ ప్లానింగ్‌పై అవగాహన కల్పించారు. ఏపీటీపీ ప్రతినిధులను వైఎస్సార్ విద్యార్థి విభాగం నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైఎస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవీ లింగారెడ్డి, జయచంద్రారెడ్డి, భానుప్రకాష్ రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం


మాట్లాడుతున్న రూడ్‌సెట్ డైరెక్టర్ వెంకటరమణ

అనంతపురం కల్చరల్: సమాజ శ్రేయస్సే ధ్యేయంగా పనిచేసే ఫొటోగ్రాఫర్లు అభినందనీయులని రూడ్‌సెట్ డైరెక్టర్ వెంకటరమణ అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫి దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ‘అనంత హెల్పింగ్ హ్యాండ్స్’ ఆధ్వర్యంలో స్థానిక లలితకళాపరిషత్తులో ఫొటో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. వెంకటరమణతో పాటు మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్, ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ అక్బర్ సాహెబ్, లలిత కళాపరిషత్తు కార్యదర్శి నారాయణస్వామి, ఎగ్జిబిషన్ నిర్వాహకులు కృపాకర్ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రజా సమస్యలను ఫొటోలు అద్భుతంగా ప్రతిబింబిస్తాయని అధికారులకు మార్గదర్శకంగా నిలుస్తాయని వక్తలు అభిప్రాయపడ్డారు. గుంటూరు నుంచి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రఖ్యాత ఫొటోగ్రాఫర్ టీఎన్ వరప్రసాద్‌ను, ఇతర సీనియర్ ఫొటోగ్రాఫర్లను ఘనంగా సన్మానించారు. రాయలసీమ వ్యాప్తంగా నిర్వహించిన పోటీలలో విజేతలైన వారికి బహుమతులనందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌లోని ఫొటోలు అద్భుతంగా ఉన్నాయని, సజీవ రూపాలు ఉట్టిపడుతున్నాయని పలువురు ప్రశంసించారు.

ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించండి : మంత్రి పరిటాల సునీత

అనంతపురం అగ్రికల్చర్: ప్రభుత్వం అందజేస్తున్న ఐదు రకాల ప్రత్యామ్నాయ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత సూచించారు. శనివారం సాయంత్రం స్థానిక డీసీఎంఎస్ ప్రాంగణంలో అనంతపురం రూరల్ మండల రైతులకు విత్తన పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని మండలాల్లో వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి ప్రత్యామ్నాయ పంటల సాగుకు విత్తనాలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ జేడీ పీవీ శ్రీరామమూర్తి, ఏపీ సీడ్స్ జిల్లా మేనేజర్ వై.రెడ్డెప్పరెడ్డి, డాట్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ డి.సంపత్‌కుమార్, రూరల్ ఏవో జే.వాసుప్రకాష్ పాల్గొన్నారు.

రేపటి నుంచి విత్తనాల పంపిణీ

అనంతపురం రూరల్: వేరుశనగ విత్తనాలు సాగు చేయని రైతులకు సోమవారం నుంచి అనంతపురం రూరల్ మండల వ్యాప్తంగా రైతులకు ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను పంపిణీ చేయనున్నట్లు శనివారం మండల వ్యవసాయ అధికారి వాసుప్రకాష్ తెలిపారు. సోమవారం ఆలమూరు, కాటిగానికాల్వ, కక్కలపల్లి, 22న కొడిమి రాచానపల్లి, తాటిచెర్ల, నారాయణపురం, సోములదొడ్డి, 23న కురుగుంట, కామారుపల్లి, సజ్జలకాలువ, కందుకూరు, జంగాలపల్లి, గొల్లపల్లి 24న ఉప్పరపల్లి, ఇటుకులపల్లి, చియ్యేడు, మన్నీల గ్రామాల రైతులకు అందజేయనున్నట్లు వివరించారు. విత్తనాలు కావాల్సిన రైతులు డీసీఎంఎస్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

హనుమంతుడి ఆలయంలో అఖండ భజన



అనంతపురం కల్చరల్: చివరి శ్రావణ శనివారం పురస్కరించుకుని స్థానిక రెవెన్యూ కాలనీలోని పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో అఖండ భజన జరిగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు భజన సంఘాల వారు హనుమంతుని నామ స్మరణ చేశారు. అనంతరం హనుమంతునికి అభిషేకాలు, అర్చనలు పెద్ద ఎత్తున జరిగాయి. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలనందించారు.

నాల్గో రోజుకు చేరిన తపాలా ఉద్యోగుల సమ్మె

అనంతపురం రూరల్: మెరుగైన వేతనం అందించడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ నగరంలో తపాలా ఉద్యోగులు చేపట్టిన సమ్మె శనివారానికి నాల్గో రోజుకు చేరింది. ఈ సందర్భంగా పలువురు తపాలా ఉద్యోగులు మాట్లాడుతూ ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో తపాలా ఉద్యోగ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, నాగేశ్వర్, డివిజన్ కార్యదర్శి చంద్రమోహన్, ఆరోగ్యప్ప, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

రేపు ర్యాలీ: సమ్మెలో భాగంగా సోమవారం గ్రామీణ తపాలా ఉద్యోగులు ర్యాలీని చేపడుతున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయ్య యాదవ్ తెలిపారు.

భక్తిశ్రద్ధలతో శని త్రయోదశి వేడుకలు


హెచ్చెల్సీ కాలనీలోని చాముండేశ్వరి ఆలయంలో పూజలు చేస్తున్న అర్చకులు

అనంతపురం కల్చరల్: శని త్రయోదశి వేడుకలు శనివారం భక్తిశ్రద్ధలతో జరిగాయి. నగరంలోని పలు ఆలయాల్లో పాప ప్రదోష పూజలు, తైలాభిషేకాలతో జరిగిన పూజలు అర్చకులు వైభవంగా నిర్వహించారు. ముఖ్యంగా స్థానిక హెచ్చెల్సీ కాలనీలోని చాముండేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రధాన అర్చకులు శ్రీరాములు విశేష పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అలాగే నగర శివార్లలోని శివకోటిలో, స్థానిక మొదటిరోడ్డులోని శ్రీ కాశీవిశ్వేశ్వర కోదండరామాలయంలో తైలాభిషేకాలు, నవగ్రహ పూజలు జరిగాయి.

చలో విజయవాడకు అనుమతించాలి


నగరపాలక సంస్థ కార్యదర్శి జ్యోతిలక్ష్మికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూసిటీ: జీఓ 279 రద్దుపై ఈ నెల 22న మునిసిపల్ కార్మిక సంఘం జేఏసీ నేతలు ‘చలో విజయవాడ’ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఇందుకు కార్మికులను అనుమతించాలంటూ శనివారం మునిసిపల్ కార్మిక సంఘం నేతలు గోపాల్, నరసింహులు, తిప్పయ్య, నల్లప్ప నగర పాలక సంస్థ కార్యదర్శి జ్యోతిలక్ష్మిని కోరారు. అనంతరం వినతిపత్రం అందజేశారు.

వెండితెర | తెలుగు/హిందీ/ఇంగ్లిష్

అనంతపురం

ఎస్వీసినీమాక్స్	జయ జానకీ నాయక
గౌరి	ఫిదా
నీలిమ	రారండోయ్ వేడుక చూద్దాం
త్రివేణి	జయ జానకీ నాయక
తరంగణి	ఆనందోబ్రహ్మ
తేజస్విని	నక్షత్రం
శాంతి	నేనే రాజు నేనే మంత్రి
సుధ	జయ జానకీ నాయక
గాయత్రి	1947 ఇండిపెండెన్స్ సపరేషన్ (హిందీ)
గంగ	లై
గౌతమి	గౌతమ్‌నంద



లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం



మాదిరి ప్రశ్నలు

1. రుగ్వేద కాలంలో ఆర్థిక ప్రామాణిక సంపద గా పరిగణించిన జంతువు ఏది?
   1) గుర్రం 2) ఆవు
   3) ఏనుగు 4) మేక
2. ఆర్య సంస్కృతిలో ఉండి, దాని నుంచి వెళ్లిపోయిన వారిని ఏమంటారు?
   1) విప్రవినోదులు
   2) అదందుల్లు 3) మ్లేచ్ఛులు
   4) రత్నిన్‌లు
3. బుగ్గరామలింగేశ్వరాలయం ఎక్కడ ఉంది?
   1) తాడిపత్రి (అనంతపురం)
   2) ఒంటిమిట్ట (కడప)
   3) గూడూరు (నెల్లూరు)
   4) పానగల్లు (నల్లగొండ)
4. 'ఎద్దులతో భూమిని దున్నడాన్ని' దేనిలో వివరించారు?
   1) శతపథ బ్రాహ్మణం
   2) ఐతరేయ బ్రాహ్మణం
   3) ఛాందోగ్య ఉపనిషత్తు
   4) జైమినీయ ఉపనిషత్తు
5. విజయనగర సామ్రాజ్య స్థాపనకు కారకుడైన విద్యారణ్య స్వామి ముఖచిత్రం ఉన్న దేవాలయం ఏది?
   1) ఛాయాసోమేశ్వరాలయం(పానగల్లు)
   2) అలుమేలుమంగ ఆలయం (తిరుచానూరు)
   3) విరూపాక్షాలయం (హంపి)
   4) వీరభద్రాలయం (లేపాక్షి)
6. కింది వాటిలో 'వేదాంతాలు' అని వేటిని అంటారు?
   1) అరణ్యకాలు 2) షట్‌దర్శనాలు
   3) ఉపవేదాలు 4) ఉపనిషత్తులు
7. 'మీనాబజార్'ను ఏర్పాటు చేసిందెవరు?
   1) బాబర్ 2) హుమాయూన్
   3) అక్బర్ 4) జహంగీర్
8. 'హవ్యవాహనుడు' అని ఏ దేవుడిని పిలుస్తారు?
   1) అగ్ని 2) ఇంద్రుడు
   3) వరుణుడు 4) బ్రహ్మ
9. ఉర్దూ ఆది కవి ఎవరు?
   1) ఫిరదౌసీ 2) అమీర్ ఖుస్రూ
   3) జియావుద్దీన్ బరౌని
   4) ఖాఫీఖాన్
10. గజల్ అనే పదానికి ఆధారమైన 'గజాల్' అంటే టర్కీ భాషలో ఏమని అర్థం?
   1) కోకిల 2) జింక
   3) గుర్రం 4) నెమలి
11. అరబ్బుల రాక ఫలితంగా భారత్‌లోకి ప్రవేశించిన వైద్య విధానం ఏది?
   1) ఆక్యుపంక్చర్
   2) అల్లోపతి 3) హోమియోపతి
   4) యునాని
12. కింది వాటిలో సరైన జత ఏది?
   1) సంగీత రత్నాకరం - శార్ఙ్గదేవుడు
   2) మాన్‌సింగ్ - మనకుతుబల
   3) మానస కవి - రాగతరంగిణి
   4) పైవన్నీ సరైనవే
13. కింది వారిలో సంగీతకారులైన దంపతులు ఎవరు?
   1) జహంగీర్, మెహరున్నీసా
   2) హుమాయూన్, హమీదాబేగం
   3) ఇబ్రహీం కులీకుతుబ్‌షా, భాగీరథీదేవి
   4) బాజ్ బహదూర్, రూపమతి
14. 'మాహిష్మతి' రాజధాని ఏ జనపదానిది?
   1) అవంతి 2) అంగ
   3) కాశీ 4) కాంభోజ
15. అమీర్ ఖుస్రూ ప్రారంభించిన నూతన సంగీత ప్రక్రియ ఏది?
   1) ఠుమ్రీ 2) యక్షగానం
   3) కవాలీ 4) జావళీ
16. భారతదేశ సంస్కృతికి రాజధాని ఏది?
   1) మథుర 2) వారణాసి
   3) తిరుపతి 4) ఉజ్జయిని
17. 'హ్యూమన్ కంప్యూటర్' అని ఎవరిని పిలుస్తారు?
   1) కార్నేలియా సోరాబ్జీ
   2) లీలా శాంసన్ 3) శకుంతలాదేవి
   4) సుధారఘునాథన్
18. రొట్టెల పండుగను ఎక్కడ నిర్వహిస్తారు?
   1) నెల్లూరు
   2) అనకాపల్లి 3) తాడేపల్లిగూడెం
   4) దురాజ్‌పల్లి
19. 'ఇండియన్ మాఖియవెల్లి' అని ఎవరిని పిలుస్తారు?
   1) సముద్రగుప్తుడు
   2) కౌటిల్యుడు 3) కాళిదాసు
   4) విశాఖదత్తుడు
20. కింది వాటిలో సరైన జత ఏది?
   1) మల్లిమస్తాన్ బాబు - పర్వతారోహకుడు
   2) దూబగుంట రోశమ్మ - సారా వ్యతిరేక ఉద్యమం
   3) కె. విశ్వనాథ్ - చలనచిత్ర రంగం
   4) పైవన్నీ సరైనవే
21. 'అయోధ్య' ఏ నదీ తీరంలో ఉంది?
   1) నర్మద 2) గోమతి
   3) సరయు 4) తపతి
22. 'కురుక్షేత్రం' ఏ రాష్ట్రంలో ఉంది?
   1) హరియాణా
   2) రాజస్థాన్ 3) బిహార్
   4) గుజరాత్
23. పత్తిని చూసి 'భారతదేశ చెట్లపై ఉన్ని పెరుగుతుంది' అని పేర్కొన్న గ్రీక్ వాసి ఎవరు?
   1) అలెగ్జాండర్
   2) నియార్కస్ 3) ఏరియన్
   4) సెల్యూకస్ నికేటర్
24. పిల్లలమర్రి(మర్రిచెట్టు) పర్యాటక కేంద్రం ఎక్కడ ఉంది?
   1) చౌటుప్పల్ 2) మహబూబ్‌నగర్
   3) కాళేశ్వరం 4) ఆలేరు
25. జైనమత ఐదో తీర్థంకరుడు సుమతినాథ చిహ్నం ఏది?
   1) బైరి పక్షి 2) క్రౌంచ పక్షి
   3) కోతి 4) మేక
26. ఖురాన్‌ను తన సింహాసనంపై ఉంచి రాజ్య పాలన చేసిన వారెవరు?
   1) మొదటి బుక్కరాయలు
   2) శ్రీకృష్ణ దేవరాయలు
   3) రెండో దేవరాయలు
   4) సాళువ నరసింహరాయలు
27. భారత జాతీయ పతాకాల తయారీకి ప్రభుత్వ అనుమతి పొంది, వాటిని ఎక్కడ తయారు చేస్తున్నారు?
   1) జైపూర్ (రాజస్థాన్)
   2) పోచంపల్లి (తెలంగాణ)
   3) పొందూరు (ఆంధ్రప్రదేశ్)
   4) హుబ్లీ (కర్ణాటక)
28. శ్రీ వైష్ణవ మత స్థాపకుడు ఎవరు?
   1) పుండరీకాక్షుడు
   2) యమునాచార్యులు
   3) రామమిత్రుడు 4) నాదముని
29. కింది వాటిలో సరైన జత ఏది?
   1) మొదటి నరసింహదేవుడు - కోణార్క్ సూర్య దేవాలయం
   2) షేక్ చినమౌలానా - నాదస్వరం
   3) సారంగదేవుడు - సంగీత రత్నాకరం
   4) పైవన్నీ సరైనవే
30. 'హైకూ' అనే ఆధునిక తెలుగు కవిత్వ ప్రక్రియ ఏ భాష నుంచి దిగుమతి అయింది?
   1) ఫ్రెంచ్ 2) రష్యన్
   3) జపనీస్ 4) జర్మన్
31. 'కనకపు నగరం' అని దేన్ని పిలుస్తారు?
   1) కూర్గ్ 2) ముల్తాన్
   3) రామేశ్వరం 4) శ్రీనగర్
32. 'పాటలీపుత్రం' నగర నిర్మాత ఎవరు?
   1) బింబిసారుడు
   2) బిందుసారుడు 3) అజాత శత్రువు
   4) ఉదయనుడు
33. 'మధుర భక్తి' అని ఎవరి భక్తి మార్గానికి పేరు?
   1) వల్లభాచార్యుడు 2) చైతన్యుడు
   3) రామానందుడు 4) నింబార్కుడు
34. 'ఒంటెల సంత' జరిగే ప్రాంతం ఏది?
   1) పుష్కర్ 2) జైపూర్
   3) జోద్‌పూర్ 4) ఉదయ్‌పూర్
35. కన్నడంలో రామాయణం రాసిందెవరు?
   1) చామరసు
   2) శ్రీధరదేవుడు 3) భట్టలంకదేవుడు
   4) కుమార వ్యాసుడు
36. గజనీ మహమ్మద్‌తో పాటు భారతదేశానికి వచ్చిన వ్యక్తి ఎవరు?
   1) ఫెరిస్తా 2) ఇబన్ బతూతా
   3) అల్‌బెరూనీ 4) అమీర్ ఖుస్రూ
37. కింది వాటిలో సరైన జత ఏది?
   1) తిగావా - విష్ణు దేవాలయం
   2) శ్రావణ బెళగొళ - బాహుబలి విగ్రహం
   3) మహాబలిపురం - పంచ పాండవ రథాలు
   4) పైవన్నీ సరైనవే
38. పండిట్ జస్‌రాజ్ ఏ రంగానికి చెందినవారు?
   1) వైద్యం 2) సంగీతం
   3) సాంకేతికం 4) నృత్యం
39. 'న్యూమిస్ మాటిక్స్' అంటే..?
   1) సుందరంగా రాయడం
   2) శాసనాల అధ్యయనం
   3) ప్రాచీన లిపి అధ్యయనం
   4) నాణేల అధ్యయనం
40. 'పట్టు నగరం' అని దేన్ని పిలుస్తారు?
   1) సూరత్ (గుజరాత్)
   2) భాగల్పూర్ (బిహార్)
   3) తంజావూరు (తమిళనాడు)
   4) భువనేశ్వర్ (ఒడిశా)
41. 'నలంద' అంటే..?
   1) అమృతాన్నిచ్చేది
   2) జ్ఞానాన్ని ఇచ్చేది 3) ఆదుకునేది
   4) అజ్ఞానాన్ని అణిచివేసేది
42. కాశీని కట్నంగా పొందిన రాజెవరు?
   1) బింబిసారుడు
   2) మహా పద్మనందుడు
   3) చంద్రగుప్త మౌర్యుడు
   4) పురుషోత్తముడు
43. ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
   1) సంతూర్
   2) వయోలిన్ 3) షెహనాయ్
   4) తబలా
44. లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?
   1) కైకాల సత్యనారాయణ
   2) అమితాబ్ బచ్చన్
   3) రేలంగి వెంకట్రామయ్య
   4) కొంగర జగ్గయ్య
45. సరైన జత ఏది?
   1) బైశాఖీ - పంజాబ్
   2) ఓనం - కేరళ
   3) దాండియారాస్ - గుజరాత్
   4) పైవన్నీ సరైనవే
46. సీతాకోక చిలుకల పార్కు ఎక్కడ ఉంది?
   1) శ్రీనగర్ 2) బెంగళూరు
   3) కటక్ 4) లక్నో
47. 'సాంఖ్య దర్శనాన్ని' సూత్రబద్ధం చేసిందెవరు?
   1) కపిలుడు 2) బాదరాయణుడు
   3) జైమిని 4) గౌతముడు
48. 'ఎయిర్ ఇండియా' నినాదం ఏది?
   1) సత్యం, శివం, సుందరం
   2) మీ జీవితం ఆనంద భరితం
   3) మీ సౌధం, ఆకాశంలో
   4) మీరే మా ప్రపంచం
49. 'భారతరత్న పతకం' ఏ ఆకు రూపంలో ఉంటుంది?
   1) గులాబీ ఆకు
   2) వేప ఆకు 3) మామిడి ఆకు
   4) రావి ఆకు
50. అశ్వమేధ యాగానికి సిద్ధం చేసిన అశ్వాన్ని ఏమంటారు?
   1) గోమట్ 2) చరమ
   3) దద్రిక 4) అధివస
51. దోనా గంగూలీ ఏ నృత్యంలో ప్రసిద్ధి?
   1) భరతనాట్యం
   2) కూచిపూడి 3) కథక్
   4) ఒడిస్సీ
52. వేదకాలంలో గోదాన వ్రతం ఏ దేవతా ప్రార్థనతో ప్రారంభమయ్యేది?
   1) పూష 2) ఇంద్ర
   3) వరుణ 4) సోముడు
53. జ్ఞానీ జైల్‌సింగ్ స్మారక స్థలం పేరు?
   1) ఏక్తాస్థల్ 2) సమతాస్థల్
   3) శక్తిస్థల్ 4) విజయ్‌ఘాట్
54. భారతదేశంలో క్రైస్తవ మత ప్రచారానికి వచ్చిన తొలి వ్యక్తి ఎవరు?
   1) ఫ్రాన్సిస్ జేవియర్
   2) సెయింట్ థామస్
   3) ఇగ్నేషియస్ లయోలా
   4) మార్టిన్ లూథర్
55. 'మానవ మాత్రులచే నిర్మించినది కాదేమో ..' అని ఫాహియాన్ దేన్ని చూసి అన్నాడు?
   1) సారానాథ్ స్థూపం
   2) దశావతార దేవాలయం
   3) పాటలీపుత్రం
   4) నలంద విశ్వవిద్యాలయం
56. పురాణాల ప్రకారం 'అనసూయ' ఎవరి భార్య?
   1) వశిష్ఠుడు 2) భరద్వాజ
   3) వామదేవుడు 4) అత్రి
57. ఎన్టీఈఆర్‌టీ చిహ్నంలో ఉన్న పక్షి ఏది?
   1) నెమలి 2) చిలుక
   3) పావురం 4) హంస
58. అంజాద్ అలీఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
   1) వీణ 2) సరోద్
   3) నాదస్వరం 4) తబలా
59. కింది వాటిలో సరైన జత ఏది?
   1) గోల్‌గుంబజ్ - బీజాపూర్
   2) ఈడెన్ గార్డెన్స్ స్టేడియం - కోల్‌కతా
   3) పొగాకు పరిశోధన కేంద్రం - రాజమండ్రి
   4) పైవన్నీ సరైనవే
60. ఢిల్లీలో ఉన్న 'అందమైన క్రీడా మైదానం' ఏది?
   1) చిదంబర స్టేడియం
   2) చిన్నస్వామి స్టేడియం
   3) వాంఖేడే స్టేడియం
   4) ఫిరోజ్‌షా కోట్ల స్టేడియం

సమాధానాలు

1) 2	2) 3	3) 1	4) 1	5) 3
6) 4	7) 2	8) 1	9) 2	10) 2
11) 4	12) 4	13) 4	14) 1	15) 3
16) 2	17) 3	18) 1	19) 2	20) 4
21) 3	22) 1	23) 4	24) 2	25) 2
26) 3	27) 4	28) 4	29) 4	30) 3
31) 2	32) 3	33) 2	34) 1	35) 4
36) 3	37) 4	38) 2	39) 4	40) 2
41) 2	42) 1	43) 3	44) 4	45) 4
46) 2	47) 1	48) 3	49) 4	50) 3
51) 4	52) 1	53) 1	54) 2	55) 3
56) 4	57) 4	58) 2	59) 4	60) 4

At what time will they meet?


N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

Model Questions

Directions (Q.No. 1-5): What approximate value should come in place of question mark (?) in the following questions?

1. $(\sqrt{8} \times \sqrt{8})^{(1/2)} + (9)^{(1/2)} = (?)^3 + \sqrt{8} - 340$
   a) 7 b) 19 c) 18
   d) 9 e) 22
2. (19.97% of 781) + ? + (30% of 87) = 252
   a) 40 b) 50 c) 25
   d) 70 e) 80
3. $(17.85)^2 \times 6.05 + (43.02)^2 \times 7.49 = ?$
   a) 15810 b) 18728
   c) 16728 d) 14728
   e) 12728
4. $(15 \times 0.40)^4 \div (1080 \div 30)^4 \times (27 \times 8)^4 = (3 \times 2)^{?+5}$
   a) 8 b) 3 c) 12
   d) 16 e) None of these
5. (789.689 ÷ 25)% of 2160 = ? + 180.892
   a) 548 b) 505 c) 620
   d) 590 e) 420

Directions (Q.No. 6 - 10): Study the following table and answer the questions given below it.

Production of kid's garments by six major Companies (in tonnes)

Month/ Companies	A	B	C	D	E	F
Jan	169	140	120	310	180	137
Feb	177	140	122	318	179	162
Mar	188	135	130	320	160	173
April	187	146	130	326	167	180
May	185	145	128	327	150	178


6. In which month the unit E has a contribution of approximately 15% in the total kid's garments production?
   a) May b) March
   c) April d) January
   e) None of these
7. Which of the following units shows continuous increase in production of kid's garments over months?
   a) A b) E c) D
   d) F e) None of these
8. In the case of Unit B, in which of the following pairs of months the production of kid's garments was equal?
   a) January, March





   b) March, April
   c) April, May
   d) January, February
   e) None of these
9. In the month of March, how many companies have a share of more than 25% of the total production of kid's garments?
   a) One b) Three
   c) Two d) Four
   e) None
10. What was approximate percentage decrease in garments production of unit E in March as compared to January?
    a) 8 % b) 10%
    c) 15% d) 18%
    e) None of these

Directions (Q.No.11-15): Study the following graph carefully to answer the questions that follow.



11. In which year was the difference between the students enrolled in B.Ed. and B. Tech. third highest?
    a) 2005 b) 2006
    c) 2008 d) 2009
    e) 2010
12. What was the percentage increase in number of students enrolled in B. Tech. in the year 2008 as compared to previous year?
    a) 150% b) 250%
    c) 450% d) 350%
    e) None of these
13. Number of students enrolled in B.Ed. in the years 2005 and 2009 together was approximately, what percentage of the total number of students enrolled in Medical over all the years together?
    a) 32% b) 37%
    c) 42% d) 46%
    e) 29%
14. What was the average number of the students enrolled in B. Tech. over all the years together?
    a) 400 b) 1600
    c) 1800 d) 900
    e) None of these
15. What was the respective ratio between the number of students enrolled in Medical in the year 2010 and the number of students enrolled in B.Ed. in the year 2007?
    a) 7 : 8 b) 8 : 5
    c) 5 : 8 d) 7 : 9
    e) None of these


Directions (Q.No. 16-20): Study the following information carefully and answer the given questions.


There are certain number of students studying in a school. In a survey it is found that 45.6% of total number of students like tea. 12.8% of total number of students like cold drink. 84.4% of total number of students like milk. 7% of students do not like any drink. 3.6% students like tea and cold drink. 10.2% of total students like cold drink and milk. 38.6% of total students like tea and milk. 2.6% students like all three drinks. Number of students who do not like any drinks is 35.

16. What is the number of students who like only milk?
    a) 204 b) 180 c) 193
    d) 191 e) 229
17. What is the number of students who like both tea and cold drink but don't like milk?
    a) 5 b) 8 c) 13
    d) 12 e) 18
18. What is the number of students who like exactly two drinks out of the given three options?
    a) 221 b) 223 c) 227
    d) 229 e) 231
19. What is the number of students who like at least one drink?
    a) 455 b) 465
    c) 475 d) 485
    e) 500
20. What is the number of students who like at least two drinks?
    a) 232 b) 234
    c) 236 d) 238
    e) 240
21. Two stations P & Q are 110 km apart on a straight line. One train starts from P at 8 a.m. and travels towards Q at 40 kmph. Another train starts from Q at 10 a.m. and travels towards P at 50 kmph. At what time will they meet?
    a) 8.30 a.m. b) 8.30 p.m.
    c) 10.20 a.m. d) 10.20 p.m.
    e) None of these

Key & Solutions

1. $8^{1/2} + 9^{1/2} = ?^3 + \sqrt{8} - 340$
   3 + 340 = $?^3$
   343 = $?^3$
   ? = 7 ***Ans: a***
2. $\frac{20}{100} \times 781 + ? + \frac{30}{100} \times 87 = 252$
   156 + ? + 26 = 252
   ? = 70 ***Ans: d***
3. $18^2 \times 6 + 43^2 \times 7.5 = ?$
   324 × 6 + 1849 × 7.5 = ?
   ? = 15811 ≅ 15810 ***Ans: a***
4. $\frac{6^4}{36^4} \times (3^3 \times 2^3)^4 = 6^{?+5}$
   $\frac{6^4}{6^8} \times 6^{12} = 6^{?+5} \Rightarrow 6^8 = 6^{?+5}$
   ∴ ? = 8–5 ⇒ 3 ***Ans: b***
5. $\frac{800}{25} \times \frac{1}{100} \times 2160 = ? + 181$
   8 × 86 = ? + 181
   688 = 181 + ?
   ? = 507 ≅ 505 ***Ans: b***
6. In April:
   $= \frac{167}{187+146+130+326+167+180} \times 100$
   $= \frac{167}{1136} \times 100 \cong 15\%$ ***Ans: c***
7. For Only 'D' continuous increment available. ***Ans: c***
8. In January & February, kid's garments production is equal. ***Ans: d***
9. Total production in March = 188 + 135 + 130 + 320 + 160 + 173
   = 1106
   25% ⇒ ¼ × 1106 = 277
   Only company 'D' has more than 277 ***Ans: a***
10. Required % $= \frac{180-160}{180} \times 100\%$
    = 11.11% ***Ans: e***
11. In 2005,
    Difference = 250 – 200 = 50
    In 2006,
    Difference = 250 – 150 = 100
    In 2007,
    Difference = 400 – 100 = 300
    In 2008,
    Difference = 350 – 200 = 150
    In 2009,
    Difference = 400 – 300 = 100
    In 2010,
    Difference = 500 – 250 = 250 ***Ans: c***
12. Req.% $= \frac{350-100}{100} \times 100 = 250\%$ ***Ans: b***
13. Req.% $= \frac{250+300}{150+300+250+200+450+350} \times 100$
    ≅ 32% ***Ans: a***
14. Required average
    $= \frac{200+250+100+350+400+500}{6}$
    $= \frac{1800}{6} = 300$ ***Ans: e***
15. Medical (2010) : B. Ed (2007) = 350 : 400
    7 : 8 ***Ans: a***
16. Number of students who do not like any drink = 7% ⇒ 35
    Total students ⇒ 100%
    $\Rightarrow 35 \times \frac{100}{7} = 500$



    No. of students who only like milk = 191 ***Ans: d***
17. Students who only like tea and cold drink = 5 ***Ans: a***
18. Students, exactly like two drinks = 180 + 38 + 5 = 223 ***Ans: b***
19. Students, who like at least one drink = 30 + 5 + 13 + 8 + 38 + 180 + 191 = 465 ***Ans: b***
20. Students who like at least two drink = 5 + 38 + 13 + 180 = 236 ***Ans: c***
21. 

    Up to 10 a.m. train from Q did not start, train from 'P' already travels 2 × 40 = 80 km
    ∴ Remaining distance = 30 km
    time = $\frac{30}{40+50} = \frac{30}{90} = \frac{1}{3}$ hours
    = 20 min
    ∴ They meet at 10:20 a.m. ***Ans: c***

దారి చూపండి



ఇక్కడ వస్తున్న వ్యక్తి జపనీస్ కరెన్సీ సింబల్ 'యెన్' నుండి బయటికి రావాలి. దారి చూపండి.


నాన్నా చెప్పవా?

సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉంటాయి?



భూగోళం మీది సముద్ర జలాల్లో సోడియంక్లోరైడ్‌తో సహా వివిధ లవణాలు రమారమి 50 క్వాడ్రిలియన్ టన్నులు (50 మిలియన్ఞ్ బిలియన్ టన్నులు) ఉన్నట్లుగా అంచనావేశారు. సముద్ర జలాల్లోని ఉప్పునంతటినీ తీసి నేల మీద పరిచినట్లయితే అది 500 అడుగుల ఎత్తు మందం పొరగా పొందుతుంది. దీనిని బట్టి సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉన్నాయో ఊహించుకోవచ్చు. సముద్ర జలాల్లోనే గాక మంచి నీటి వనరుల్లో కూడా లవణాలు ఎంతో కొంత మొత్తంలో ఉంటాయి. ఉదాహరణకు ఒకఘనపు అడుగు సముద్ర జలంలో సుమారు ఒక కిలో ఉప్పు ఉంటే, అంతే పరివూణంలో తీసుకునే ఒక మంచినీటి సరస్సు తాలూకూ నీటిలో కేవలం 5 గ్రాముల ఉప్పు మాత్రమే ఉంటుంది. ఆ విధంగా ఒక మంచినీటి సరస్సులోని నీటికన్నా సముద్ర జలంలో లవణాలు 220 రెట్ల కన్నా ఎక్కువగా ఉంటాయి. అన్నట్లు భూమి ఉపరితలంలో 70 శాతం భాగాన్ని సముద్ర జలాలు ఆక్రమిస్తున్నాయి. భూగోళం మీద ఉన్న మొత్తం నీటిలో 98 శాతం దాకా నీరు సముద్రాలలోనే ఉంది. సౌర మండలంలో ఇంకే ఇతర గ్రహం మీద సముద్రాల వంటి జలరాశులు' లేవని శాస్త్రలు అంటున్నారు. భూమిపై తొలిసారిగా ప్రాణులు ఆవిర్భవించినది కూడా సముద్రాలలోనే కావడం విశేషం.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



జీవ



పెంగ్విన్లు నీటిలో ఉన్న ఉప్పును వేరుచేసి తాగుతాయి

రొయ్యలు వెనక్కి ఈదుతాయి



కనుక్కోండి

పక్కన పజిల్‌లో కింద ఉన్న బొమ్మల పేర్లు ఇంగ్లీషులో ఎక్కడ ఉన్నాయో కనుక్కోండి.

E	T	I	C	H	D	A	B
A	L	S	A	T	O	R	I
B	E	E	T	I	G	E	R
H	S	A	P	T	L	M	A
D	O	L	I	H	O	C	B
U	F	R	G	U	A	R	B
C	L	O	S	M	S	N	I
K	U	E	N	E	P	I	T




మీకు తెలుసా?


ప్రపంచంలో ఎక్కువ తీరప్రాంతం ఉన్నదేశం కెనడా



అట్లాంటిక్ సముద్రం పసిఫిక్ సముద్రంకన్నా ఉప్పగా ఉంటుంది



అంకెలు కలపండి.. రంగులు వేయండి





గుర్తించండి

పజిల్‌లో నాలుగు భాగాలు మిస్ అయ్యాయి. పక్కన ఇచ్చిన ఆ నాలుగు భాగాలు పజిల్‌లో ఎక్కడెక్కడ ఉండాలో గుర్తించండి

మార్మోగిన గోవింద నామస్మరణ

- నేత్రపర్వంగా శ్రావణ శనివార పూజలు
- పోటెత్తిన భక్తులు.. ఆలయాలు కిటకిట





స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తున్న అర్చకులు



ముస్తాబైన అమ్మవారు

అనంతపురం కల్చరల్: 'ఏడుకొండల వాడా.. వెంకటరమణా.. గోవిందా గోవిందా' అంటూ భక్తుల శరణుఘోషతో ఆలయాలు మార్మోగాయి. శ్రావణమాసం చివరి శనివారం కావడంతో నగరంలోని పలు ఆలయాల్లో పూజలు జరిగాయి. వివిధ ఆలయాల్లో పోటెత్తిన భక్తజనంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. హాజరైన భక్తులకు అన్నదానం చేశారు. లడ్డూప్రసాదాలు పంపిణీ చేశారు.

స్థానిక కొత్తూరు వాసవీకన్యకా పరమేశ్వరి ఆలయం, ఆర్ఎఫ్ రోడ్డులోని వేంకటేశ్వరస్వామి ఆలయం, రామనగర్, హౌసింగ్ బోర్డు వేంకటేశ్వరాలయాల్లో అధిక సంఖ్యలో మహిళలు ఏడు శనివారాల వ్రతమాచరించారు. అలాగే జీసెస్‌నగర్‌లోని పెద్దమ్మ తల్లి ఆలయం, మారుతీనగర్ వరదాంజనేయస్వామి ఆలయంలోనూ శ్రావణ శనివార పూజలు జరిగాయి.



ఏడు శనివారాల వ్రతం ఆచరిస్తున్న మహిళలు



లడ్డూల నైవేద్యం



పావగడలోని శనీశ్వరుడిని దర్శించుకునేందుకు బారులు తీరిన భక్తులు

నృసింహాలయంలో పోటెత్తిన భక్తజనం



కదిరి: ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం శనివారం భక్తజనంతో పోటెత్తింది. మండుటెండను సైతం లెక్కచేయకుండా భక్తులు తమ ఇలవేల్పు దేవుడు నారసింహుని దర్శనం కోసం గంటల తరబడి క్యూలైన్‌లో వేచి ఉన్నారు. ఈసారి భక్తుల సంఖ్య బాగా పెరిగిందని ఆలయ సహాయ కమిషనర్ వెంకటేశ్వరరెడ్డి తెలియజేశారు. జిల్లా వాసులతో పాటు కర్ణాటక నుంచి కూడా భక్తులు విచ్చేశారు. ఆలయ ప్రాంగణం 'ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి గోవిందా..గోవిందా..' అనే నామ స్మరణతో మార్మోగింది.

ఉత్సాహంగా ఉట్ల పరుష




ఆమిద్యాలలో ఉట్లమాను ఉత్సవం జరుగుతున్న దృశ్యం

ఉరవకొండ రూరల్: మండలంలోని ఆమిద్యాల గ్రామంలో ఉట్ల పరుష కార్యక్రమం శనివారం వందలాది మంది భక్తుల నడుమ ఉత్సాహంగా సాగింది. ఉదయం గ్రామంలోని పెన్నోబుళేసుని ఆలయం నుంచి శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మీనృసింహుడిని ప్రత్యేక పల్లకీలో ఉట్ల పరుష వద్దకు తీసుకొచ్చారు. అనంతరం యువకులు ఉట్లమాను ఎక్కడానికి పోటీ పడ్డారు.

శెట్టివారిపల్లిలో అట్టహాసంగా..

ఓడీ చెరువు: మండలంలోని శెట్టివారిపల్లి వద్ద వెలసిన నల్లగొండ ఆంజనేయస్వామి ఆలయం వద్ద శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా నిర్వహించిన ఉట్లపరుష అట్టహాసంగా జరిగింది. యువకులు ఆనందోత్సవాలతో ఉట్లమాను ఎక్కేందుకు పోటీ పడ్డారు. అంతకుముందు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆంజనేయస్వామికి ఆకుతోటపల్లి, శెట్టివారిపల్లి, నందివారిపల్లి, జెరికుంటపల్లి, వంచిరెడ్డిపల్లి, ఎంబీ క్రాసింగ్, వేమారెడ్డిపల్లి, జెరికుంటపల్లి, కందుకూరిపల్లి తదితర గ్రామాల నుంచి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



ఉట్లమాను ఎక్కేందుకు పోటీపడుతున్న యువకులు


ఒంటెవాహనంపై నెట్టికంటుడు



గుంతకల్లు రూరల్: శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానం భక్తులతో పోటెత్తింది. ఈసందర్భంగా నెట్టికంటి ఆంజనేయ స్వామివారు ఒంటెవాహనంపై కొలువుదీరి ఆలయ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి దర్శనార్థం చుట్టు పక్కల ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు తరలివచ్చారు. రాత్రి 8 గంటలకు స్వామివారి ఉత్సవమూర్తిని ఒంటెవాహనంపై కొలువదీర్చి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రాకారోత్సవం ప్రారంభించారు.

టీబీ డ్యాం నీటి మట్టం

ప్రస్తుతం	
నీటిమట్టం	: 1617.87 అడుగులు
ఇన్‌ఫ్లో	: 4394 క్యూసెక్కులు
ఔట్‌ఫ్లో	: 700 క్యూసెక్కులు
నీటి నిల్వ	: 52.650 టీఎంసీలు
గత ఏడాది	
నీటిమట్టం	:1617.80 అడుగులు
ఇన్‌ఫ్లో	: 9942 క్యూసెక్కులు
ఔట్‌ఫ్లో	: 8078 క్యూసెక్కులు
నీటి నిల్వ	: 52.480 టీఎంసీలు



చాయ్ చమక్!



లెమన్, గ్రీన్,బ్లాక్ టీతో పాటు రాగిమాల్ట్‌కు డిమాండ్

నేను 15 ఏళ్లుగా టీమాస్టర్‌గా ఉన్నా. కొన్ని సంవత్సరాల ముందు వరకు టీ, కాఫీ, బూస్ట్, పాలు ఎక్కువగా తాగేవారు. ఇటీవల లెమన్ టీ, గ్రీన్ టీ, బ్లాక్ టీ, రాగిమాల్ట్‌కు గిరాకీ పెరుగుతోంది. మార్నింగ్ వాకర్స్ మొదలుకుని ఈవినింగ్ వాకర్స్ వరకు చాలా మంది వీటినే సేవిస్తున్నారు.

– రమేష్, టీ మాస్టర్, అనంతపురం

ఒకప్పుడు ఆలయాలు, మసీదులు, పార్కుల్లో కూర్చుని యోగక్షేమాలు, కుటుంబ సమస్యలు చర్చించుకుంటూ ప్రజలు గడిపేవారు. రానురానూ పరిస్థితుల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. నలుగురు కలిస్తే చాలు ఓ హోటల్‌కెళ్లి కాఫీ, టీ తాగి వచ్చే వరకు తనివి తీరదు. కాలానుగుణంగా ట్రెండ్‌లో కూడా మార్పు వచ్చింది. ఈ క్రమంలోనే 'కేఫ్ కల్చర్' అనంతను తాకింది. ఇప్పటిదాకా పెద్ద నగరాల్లో మాత్రమే ఉండే ఛాయ్ కేఫ్‌లు నేడు జిల్లాలోనూ విస్తరించాయి. అయితే మిగిలిన ప్రాంతాల కంటే 'అనంత' టీకేఫ్‌లు ప్రత్యేకతను చాటుకుంటున్నాయి.

సువిశాల మైదానంలో..

జిల్లాలో టీ కేఫ్‌లు సువిశాల మైదానంలో ఏర్పాటు చేస్తున్నారు. నీడ కోసం పైభాగాన రేకుల కప్పు వేస్తున్నారు. తక్కినదంతా ఓపెన్‌ప్లేస్‌గా ఉంటుంది. దీనికి తోడు కేఫ్‌లు చాలా వరకూ నగర నడిబొడ్డున ఉండడంతో ఎంత సేపు కూర్చొన్నా అడ్డు చెప్పే వారు ఉండరు. అంతేకాక వైఫై సదుపాయం కూడా అందుబాటులో ఉంచడంతో చాలా మంది కేఫ్‌లలో గడపడంపై ఆసక్తి చూపుతున్నారు. మరీ ముఖ్యంగా బైకులు పెట్టుకునేందుకు కూడా పార్కింగ్ సదుపాయం ఉండడంతో విద్యార్థులు, యువతకు కేరాఫ్‌గా కేఫ్‌లు మారుతున్నాయి. ఈ కేఫ్‌లో ఉన్నంత సేపు ఎవరి లోకం వారిదే. గల్లీ నుంచి ఢిల్లీ వరకూ రాజకీయాలు మాట్లాడుకుంటారు. రియల్ ఎస్టేట్ వ్యాపారాలు, డబ్బు లావాదేవీలు, జీవనోపాధుల గురించి, చర్చ, విద్యాసమాచారం అందిపుచ్చుకోవడం. ఉద్యోగావకాశాలపై చర్చ... ఇలా ఎంత సేపు గడిచిందో కూడా తెలియని స్థితిలో యువతతో పాటు ఉద్యోగ, వ్యాపారులు కేఫ్‌లో గడిపేస్తుంటారు. మరికొందరు స్మార్ట్‌ఫోన్‌లలో ప్రపంచాన్ని చుట్టి వచ్చేస్తారు.

- రిలీఫ్‌కు కేరాఫ్‌గా మారుతున్న టీకేఫ్‌లు
- రోజురోజుకూ పెరుగుతున్న కేఫ్ సంస్కృతి
- జిల్లా వ్యాప్తంగా రోజూ రూ. కోటి దాటుతున్న టీ వ్యాపారం





తేనీరు.. చాయ్.. టీ.. నేటి యాంత్రిక ప్రపంచంలో ఒత్తిళ్ల నుంచి కాస్త రిలీఫ్ పొందాలంటే ఈ ద్రావకం తప్పనిసరిగా మారింది. ఆవేశంగా ఘర్షణ పడుతున్న ఇద్దరి మధ్య ఓ కప్పు టీ ఉంచితే.. కొద్ది సేపటిలోనే ఘర్షణ వాతావరణం సమసిపోతోంది. నిరంతర చదువులతో అలసిన మెదళ్లుకు ఓ కప్పు మంచి చాయ్ అందిస్తే... కాసేపు తర్వాత రెట్టించిన ఉత్సాహంతో పాఠ్యపుస్తకాలను తిరగేయడానికి దోహదపడుతోంది. మంచికైనా.. చెడుకైనా.. సందర్భం ఏదైనా.. తేనీరు తప్పనిసరిగా మారింది. అదే చాయ్‌లోని చమక్! ఈ విషయాన్ని గుర్తించిన పలువురు టీ స్టాళ్లు.. కేఫ్‌లు ఏర్పాటు చేసి జోరుగా వ్యాపారం సాగిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఒక్క రోజుకు వివిధ కేంద్రాల ద్వారా రూ. కోటికిపైగా టీ వ్యాపారం సాగుతోందంటే చాయ్‌లోని చమక్ ఏమిటో అర్థం చేసుకోవచ్చు.

- అనంతపురం



'అనంత'లోనే 80కు పైగా కేఫ్‌లు

అనంతపురం నగరంలో 2008లో నాలుగైదు కేఫ్‌లతో ప్రారంభమైన ఈ సంస్కృతి నేడు 80కి పైగా చేరుకుంది. మొన్నటిదాకా నగరానికే పరిమితమైన ఈ కేఫ్‌లు ఇప్పుడు తాడిపత్రి, గుంతకల్లు, పామిడి, ధర్మవరం తదితర ప్రాంతాలకూ పాకాయి. జిల్లా వ్యాప్తంగా 150కుపైగా కేఫ్‌లు ఉంటాయని అంచనా. కేవలం టీ, కాఫీ తయారీకి మాత్రమే చిన్నగదిలా ఉంటూ తక్కిన స్థలమంతా ఖాళీగా ఉంటుంది. అందులో వందలాది చైర్లు వేసి ఉంటారు.

రోజూ రూ. కోటికి పైగా టీ వ్యాపారం

జిల్లా వ్యాప్తంగా టీ కేఫ్‌లలోనే రోజుకు సగటున రూ. 40 లక్షల వరకూ టీ వ్యాపారం సాగుతోంది. ఇక హోటళ్లు, టీస్టాళ్లను కలుపుకుంటే రోజుకు రూ. కోటికి పైగా టీ వ్యాపారం సాగుతున్నట్లు సమాచారం. రోజూ 20 లీటర్లు మొదలుకుని 60 లీటర్ల దాకా పాలు ఖర్చయ్యే కేఫ్‌లు కూడా జిల్లాలో ఉన్నాయి.

ఖాళీ స్థలాలకు భద్రత

టీకేఫ్‌ల ఏర్పాటుకు ఖాళీ స్థలం తప్ప గదులు ఏమాత్రం అవసరం లేదు. నిర్మాణ ఖర్చు ఎక్కువ కాదు. అంతేకాక రాబడితో పాటు ఖాళీ స్థలాలకు భద్రత కూడా ఉండడంతో చాలా మంది టీకేఫ్‌ల ఏర్పాటుకు తమ స్థలాలను బాడుగకు ఇస్తున్నారు. ఒక్కో కేఫ్ యజమాని నెలకు రూ. 10 వేలు నుంచి రూ. 30 వేల వరకు అద్దె చెల్లిస్తున్నారు.



నెలకు రూ. 25 వేలు

ఓ ప్రైవేట్ కంపెనీలో మార్కెటింగ్ రెఫ్‌గా పని చేసేవాడిని. ఆ పని వదిలిపెట్టి టీకేఫ్ పెట్టాను. నాతో పాటు మరో ముగ్గురు ఇక్కడ ఉపాధి పొందుతున్నారు. నెలకు అన్ని ఖర్చులు పోనూ రూ. 25 వేలు వరకూ మిగులుతోంది. ఎలాంటి ఇబ్బంది లేదు. ప్రశాంతంగా గడిచిపోతోంది.

– శ్రీకాంత్, గెలాక్సీ టీకేఫ్, అనంతపురం







నెట్ ఉపయోగపడుతోంది

కేఫ్‌లో ఇంటర్నెట్ బాగా ఉపయోగపడుతోంది. ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్ లాంటి వాటిని వినియోగించుకుంటూ దూర ప్రాంతాల్లో ఉన్న స్నేహితులతో చాటింగ్ చేస్తుంటాం. దీనికితోడు స్నేహితులంతా ఇక్కడే కలుస్తుంటాం. సమకాలీన అంశాలపై చర్చించుకునేందుకు ఇది మంచి వేదికగా మారింది.

– ప్రశాంత్ చిరు ఉద్యోగి, అనంతపురం



ప్రశాంతంగా ఉంటుంది

ప్రస్తుత రోజుల్లో వర్క్ టెన్షన్ ఎక్కువగా ఉంటోంది. కాసేపు ప్రశాంతంగా గడిపేందుకు టీ కేఫ్‌లు బాగా ఉపయోగపడుతున్నాయి. రోజూ తప్పకుండా కేఫ్‌లో ఓ అరగంట కూర్చుని ఓ మంచి కాఫీ తాగి వెళుతుంటాను.

– రాజు ప్రైవేట్ ఉద్యోగి, అనంతపురం

అసలు విషయం పక్కదారి

ప్రపంచ రాజకీయాలు, ఉద్యోగ, వ్యాపార విషయాలపై గంటల తరబడి పదుల సంఖ్యలో భేటీ అయి చర్చించుకునేవారు. చివరకు ఏ విషయంపై స్పష్టత లేకుండానే రూ. వంద నుంచి రూ. 200 వరకూ టీ బిల్లులు చెల్లించి వెళుతుంటారు.



సీసీ కెమెరాల నిఘా

కొన్ని కేఫ్‌లు అసాంఘిక కార్యకలాపాలకు వేదికగా మారాయి. పోలీసుల విచారణలో ఈ విషయం వెలుగు చూసింది. దీంతో పోలీస్ ఉన్నతాధికారులు టీకేఫ్ నిర్వాహకులపై నిఘా పెంచారు. ఈ క్రమంలోనే ప్రతి కేఫ్‌లోనూ సీసీ కెమెరాలు అమర్చాలని నిర్దిష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దీంతో చాలా కేఫ్‌ల్లో సీసీ కెమరాలు ఏర్పాటు చేశారు. వీటివల్ల మంచి ఫలితాలున్నాయని, గొడవలు, ఇతర ఇబ్బందులు లేకుండా పోయాయని కేఫ్‌ల యాజమాన్యాలు పేర్కొంటున్నాయి.

ఆరోగ్యాన్ని మేలు చేకూర్చే చాయ్

కేవలం టీ, కాఫీ, బూస్ట్‌లకే పరిమితం కాకుండా ఆరోగ్య రక్షణలో భాగంగా వచ్చిన రాగిమాల్ట్, లెమన్ టీ, గ్రీన్‌టీ, అల్లం పాలు, హనీ మిల్క్ తదితర రకాలు ప్రస్తుతం టీ కేఫ్‌ల్లో అందుబాటులో ఉంచారు. రాగిమాల్ట్ ద్వారా శరీరానికి అవసరమైన పోషకాలు పుష్కలంగా లభిస్తున్నాయి. శరీరంలో ఉష్ణాన్ని తగ్గించడంతో పాటు బీపీ, షుగర్ కూడా నియంత్రణలో ఉంచుతుండడంతో రాగిమాల్ట్‌కు డిమాండ్ బాగానే ఉంటోంది.

బ్లాక్ టీ ప్రత్యేకం

బ్లాక్ టీ తాగడం వల్ల మధుమేహం నియంత్రణలో ఉంటుందని పరిశోధకుల అంచనా. బ్లాక్‌టీలో కెఫిన్ ఎక్కువగా ఉంటుంది. ఇతర టీలతో పోల్చుకుంటే ఈ టీ వాసన కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇది తాగడం వల్ల గుండె సంబంధింత రుగ్మతలు తగ్గుతాయని, ఎముకల బలపడడంతో పాటు శరీరంపై ఏర్పడే మచ్చలను నివారిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

అల్లం టీ

ఉదయం అల్లం టీ తాగితే ఆ రోజంతా హుషారుగా ఉంటారు. అలాగే అల్లం టీ తీసుకోవడం వల్ల ఛాతిలో మంట, అజీర్ణం వంటి సమస్యలకు చెక్ పెట్టినట్లు ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇందులో యాంటి యాక్సిడెంట్స్ ఎక్కువగా ఉండడం వల్ల రోజూ ఒక కప్పు అల్లం టీ తీసుకుంటే జీర్ణ వ్యవస్థ సక్రమంగా ఉంటుందని పేర్కొంటున్నారు.

లెమన్ టీ

రోజూ లెమన్ టీ తాగడం వల్ల అనేక ప్రయోజనాలుంటాయని నిపుణులు చెబుతున్నారు. శరీరంలో జీవక్రియలను మెరుగు పరిచేందుకు దోహదపడుతుంది. నాడీ వ్యవస్థ చురుగ్గా ఉంటుంది. ఒత్తిడిలో ఉన్నప్పుడు లెమన్ టీ ఒక కప్పు తాగితే తక్షణమే రిలాక్స్ పొందవచ్చు.

గ్రీన్ టీ టేస్టే వేరు

రుచితో పాటు పలు రకాలుగా మెరుగైన ఆరోగ్యానికి గ్రీన్ టీ ఉపయోగపడుతోంది. రక్తంలో చక్కెర స్థాయిలను నిర్దిష్టంగా ఉంచుతుంది. గ్రీన్ టీ తాగడం వల్ల మెదడులో చురుకుదనం పెరుగుతుందనే వాదన కూడా ఉంది. కేన్సర్ కారకాలను కూడా వ్యతిరేకించే గుణం ఈ టీ ప్రత్యేకం. కీళ్ల నొప్పుల నివారణతో పాటు రోగనిరోధక శక్తిని పెంచుతుందని నిపుణులు అంటున్నారు.



అనంతపురంలోని టీ స్టాల్ వద్ద టీ తాగుతున్న నగరవాసులు



హడావుడి ఉండదు

హడావుడి లేకుండా కమ్మని టీ తాగడమే కాకుండా కాసేపు కూర్చొని మాట్లాడుకునే అవకాశాలు చిన్న టీ కొట్లలో దొరకదు. దీనికి తోడు పెద్ద హోటళ్లతో పోలిస్తే తక్కువ ధరకే టీకేఫ్‌ల్లో చాయ్ దొరుకుతోంది.

– బాలమురళీకృష్ణ, ప్రైవేటు ఉద్యోగి

రక్తశుద్ధి, జీర్ణవ్యవస్థ మెరుగు



గ్రీన్, లెమన్, అల్లం, రాగిమాల్ట్, బ్లాక్ టీల వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయి. వీటిలో 'యాంటీ ఆక్సిడెంట్స్' ఉంటాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. శరీరంలోని వ్యర్థాలను తొలగిస్తాయి. లెమన్ టీ వల్ల రక్తశుద్ధి బాగా జరుగుతుంది. విటమిన్–సి అధికంగా ఉంటుంది. అల్లం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. రాగిమాల్ట్‌లో పీచు పదార్థం ఎక్కువగా ఉండడం వల్ల మలబద్ధకం నివారిస్తుంది. ఎముకల పటుత్వం పెరుగుతుంది. ప్రధానంగా స్థూలకాయులకు, డయాబెటిస్‌తో బాధపడుతున్న వారికి ఇది ఎంతో మంచిది.

– డాక్టర్ భీమసేన్ ఆచార్, ఫిజీషియన్, సర్వజనాస్పత్రి, అనంతపురం



వైఫై ఉపయోగించుకుంటున్నా

కేఫ్‌లో కూర్చుని టీ తాగి వైఫై ఉపయోగించుకుంటున్నాం. కొత్త పరిచయాలు, సబ్జెక్ట్‌కు సంబంధించిన విషయాలను ఎప్పటికప్పుడు పంచుకుంటున్నాం.

– అఫ్జల్, డిగ్రీ సెకండియర్ విద్యార్థి, అనంతపురం



కాసేపు సరదాగా...

నగరంలో ఎక్కడ కలవాలన్నా ఇబ్బందిగా ఉంటోంది. టీ స్టాల్స్‌లో నిలబడేందుకు కూడా అవకాశం ఉండదు. అదే కేఫ్‌లో అయితే కాసేపు ప్రశాంతంగా కూర్చొని సరదాగా మాట్లాడుకోవచ్చు.

– అనిల్ విద్యార్థి, ఎస్‌వీ డిగ్రీ కళాశాల, అనంతపురం